జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

**కావలెను**

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి**

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్టీ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 350 విశాఖపట్నం | గురువారం 17 ఆగష్టు 2023 | 8 పేజీలు | వెల : 5.00

## 'మహాధర్నా' తాత్కాలికంగా వాయిదా

### విద్యుత్ ఉద్యోగుల స్ట్రగుల్ కమిటీ



విజయవాడ: విద్యుత్ ఉద్యోగులకు మెరుగైన వేతన సవరణ చేయాలని, కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరుతూ కార్యాచరణ ఇచ్చామని విద్యుత్ ఉద్యోగుల ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.సుబ్బిరెడ్డి తెలిపారు. ఈ అంశంపై ఆగస్టు 17వ తేదీన విద్యుత్ సౌధ వద్ద తలపెట్టిన మహాధర్నాను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని ప్రకటించారు. పోలీసులు ఈ ధర్నాకు అనుమతి నిరాకరించిన నేపథ్యంలో దీన్ని తాత్కాలికందా వాయిదా వేస్తున్నట్టు తెలిపారు. ధర్నాకు అనుమతించేలా పోలీసులను ఆదేశించాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తున్నామని వెల్లడించారు. కోర్టు నుంచి ఆదేశాలు వచ్చాక స్ట్రగుల్ కమిటీ ధర్నా నిర్వహిస్తుందని.. అనంతరం మహాధర్నా తేదీని ప్రకటిస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే విద్యుత్ ఉద్యోగులకు కూడా కనీసం 23 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యుత్ ఉద్యోగులకు ప్రకటించిన 8శాతం ఫిట్‌మెంట్‌ను స్ట్రగుల్ కమిటీ అంగీకరించడం లేదన్నారు. కాంట్రాక్టు కార్మికులకు 2022 పీఆర్సీ ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. థర్డ్ పార్టీ విధానాన్ని తొలగించి విద్యుత్ యాజమాన్యాలే నేరుగా కార్మికులకు వేతనం ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ హాస్పటల్లో దారుణం

### సిజేరియన్ చేశారు... కత్తెర వదిలేశారు



ఏలూరు: ఏలూరు జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో వింతలు చోటు చేసుకుంటున్నాయి. ఓ మహిళకు కాన్పు కోసం సిజేరియన్ చేసిన వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించి.. కత్తెరను కడుపులోనే వదిలేసి కుట్లు వేసేశారు. ఆ రోజు నుంచి బాధితురాలు కడుపు నొప్పితో బాధపడుతుంది. ఎక్స్ రే తీయడంతో విషయం వెలుగు చూసింది. తమ తప్పు గ్రహించిన వైద్యులు వెంటనే ఆసుపత్రి రికార్డునుండి బాధితురాలు వివరాలను మాయం చేసినట్లు సమాచారం. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వారం క్రితం కాన్పు కోసం ఓ గర్భిణీ మహిళ చేరింది. వైద్యుల పరీక్షలు నిర్వహించి ఆమెకు సిజేరియన్ చేసి, పండంటి బిడ్డను బయటకు తీశారు. అంత వరకు బాగానే ఉన్నా ఆపరేషన్ తర్వాత కుట్లు వేసే క్రమంలో కడుపులో ఉన్న కత్తెరను తీయడం మరిచిపోయారు.అయితే, అప్పటి నుంచి బాధితురాలు కడుపునొప్పితో తీవ్రంగా బాధపడుతోంది. దీంతో వైద్యులు ఎక్స్‌రే తీయించడంతో కడుపులో కత్తెర ఉన్న విషయం వెలుగు చూసింది. ఈ ఘటనను బయటకు రాకుండా వైద్యులు జాగ్రత్తలు తీసుకున్నట్టు తెలుస్తుండగా. ఆ ఎక్స్‌రే ఫొటోను ఓ ఉద్యోగి తన ఫేస్‌బుక్, ట్విటర్ ఖాతాల్లో పోస్టు చేయడంతో ఈ వ్యవహారం మొత్తం బయటకు వచ్చింది. దీంతో, షాక్ తిన్న ఆస్పత్రి అధికారులు ఆ ఉద్యోగిని పిలిచి మందలించడంతో ఆ పోస్టులను తొలగించారు. మరోవైపు ఆస్పత్రి రికార్డుల్లో బాధితురాలి వివరాలు కూడా మాయం చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై వైద్యులపై తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. బాధితురాలి కుటుంబ సభ్యులు, బంధువులు, మరోవైపు వైద్యం కోసం ఆస్పత్రికి వస్తే వైద్యులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## జగన్‌ను దేవుడు కూడా కాపాడలేరు

### చంద్రబాబు ఫైర్..



అంబేద్కర్ కోనసీమ జిల్లా: మండపేటలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభ ముగిసింది. మండపేట కలువపువ్వు సెంటర్‌లో బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు."మండపేట టీడీపీకి కంచుకోట. పేదలకు, పెత్తందారులకు పోరాటమని సైకో జగన్ చెబుతున్నారు. కిలాడీ జగన్, వైసీపీ దొంగలు ఇసుకను గుట్టలుగా మార్చారు. పిచ్చి జగన్ నీ రోజులయిపోయాయి. జగన్‌ను దేవుడు కూడా కాపాడలేడు. మద్యపాన నిషేదం అమలు చేశాడా?. మద్యం డబ్బులు తాడేపల్లి కొంపకు వెళ్ళిపోతున్నాయి. జగన్ ది చేతకాని దద్దమ్మ ప్రభుత్వం. సైకో పోవాలి అంటూ నినాదాలు.రాబోయే రోజుల్లో కరెంట్ చార్జీలు పెంచను. పేదలకు అండగా ఉంటాను. వైసీపీకి ప్రజాస్వామ్య విలువలు లేవు. బాబాయ్ హత్య, కోడికత్తి కేసు డ్రామా ఆడారు. మీ భవిష్యత్‌కు గ్యారంటీ నాది. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధ భేరి మోగించాను. వైసీపీ నేతలెవరైనా మాట్లాడారా. విభజన కంటే ఏపీకి ఎక్కువ నష్టం చేసిన వ్యక్తి జగన్. విజన్ 2029 చేశాను. రాష్ట్ర ప్రయోజనాల కోసం కష్టపడి పనిచేస్తా.'' అని తెలిపారు. మండపేట మండలం ఏడిద గ్రామంలో రైతులతో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు రచ్చబండ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రచ్చబండ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలన తీరుపై మండిపడ్డారు."6 నెలల్లో జగన్ ప్రభుత్వం పోతుంది. నేను ఏడిద గ్రామం వచ్చిన వెంటనే వర్షం రావటం శుభసూచికం. కరోనా సమయంలో వ్యవస్థలన్ని మూలనపడ్డాయి. రైతులు మాత్రం వ్యవసాయం ఆపలేదు. కాటన్ మహానీయుడు ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ నిర్మించారు. పోలవరం పూర్తయ్యి ఉంటే సాగునీరు, తాగునీరు పూర్తిస్థాయిలో అందేవి. జగన్ రివర్స్ పాలన సాగిస్తున్నారు. చివరి భూములకు నీళ్ళు వస్తున్నాయా. టీడీపీ పాలనలో రైతులకే అధికారం ఇచ్చాను. జగన్ అసమర్థ పాలన రైతుల పాలిట శాపంగా మారింది. జగన్ పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పనిచేయకుండా చేశారు. చాగల్నాడు, పుష్కర ఎత్తిపోతల పథకాలు నిరుపయోగంగా మార్చేశారు. మళ్లీ మీరు ఓటు వేస్తే మేము అధికారంలోకి వస్తాం. దేశంలో రైతులపై సరాసరి అప్పు 75 వేలు అయితే.. ఏపీలో మాత్రం 2.40 లక్షల అప్పు ఉంది. రైతు భరోసా కేంద్రాలు రైతులపాలిట శాపంగా మారాయి. వైసీపీ పాలనలో ఒక్క రైతు కూడా ఆనందంగా లేడు.'' అని చంద్రబాబు అన్నారు.

## కాంగ్రెస్, ఆప్ మధ్య పొరపొచ్చాలు..?





న్యూఢిల్లీ: ప్రతిపక్ష ఇండియా కూటమి ఐక్యతకు ఢిల్లీలో ఎదురుదెబ్బ తగిలే అవకాశాలు కనిపిస్తున్నాయి. వచ్చే ఏడాది జరుగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఆప్ తో పొత్తు లేకుండా ఢిల్లీలోని మొత్తం7 సీట్లలోనూ పోటీ చేయాలనుకుంటున్నట్టు కాంగ్రెస్ సంకేతాలిచ్చింది. కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలు, ఢిల్లీ విభాగం నేతలు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో బుధవారంనాడు సమావేశమయ్యారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో నాలుగు గంటల సేపు జరిగిన ఈ సమావేశంలో ఢిల్లీ లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతపై చర్చించారు. సీనియర్ నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) కేసీ వేణుగోపాల్, ఢిల్లీ విభాగం చీఫ్ చౌదరి అనిల్ కుమార్, ఇన్‌చార్జి దీపక్ బబరియా, అల్కా లంబా, హరూన్ యూసుఫ్, అజయ్ మాకెన్, తదితరులు పాల్గొన్నారు.

**అన్ని సీట్లలో పోటీకి నిర్ణయం: ఆల్కా లంబా**

మూడున్నర గంటలకు పైగా జరిగిన కాంగ్రెస్ నేతల సమావేశంలో రాహుల్, ఖర్గే, వేణుగోపాల్, దీపక్ బబరియా తదితరులు పాల్గొన్నారని కాంగ్రెస్ నేత అల్కా లంబా సమావేశానంతరం తెలిపారు. మొత్తం 7 సీట్లలోనూ పోటీచేయాలని, కేవలం ఏడు నెలల వ్యవధి మాత్రమే ఉన్నందున ఏడు సీట్లలోనూ పార్టీ గెలుపుకోసం కార్యకర్తలందరినీ సిద్ధం చేయాలని సమావేశం నిర్ణయించినట్టు చెప్పారు. కాగా, కాంగ్రెస్ ఢిల్లీ యూనిట్‌తో అధిష్ఠానం పెద్దలు జరిపిన సమావేశంలో ఆప్‌తో పొత్తు ప్రస్తావన చోటు చేసుకోలేదని పార్టీ ఇన్‌చార్జి దీపక్ బబరియా తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ సూటి స్పందనఢిల్లీలోని అన్ని లోక్‌సభ సీట్లలో కాంగ్రెస్ పాటీ చేయాలని వస్తున్న వార్తలపై I.N.D.I.A. కూటమి భాగస్వామి ఆమ్ ఆద్మీ పార్టీ స్పందించింది. "ఢిల్లీ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకుంటే ఇండియా కూటమి సమావేశంలో ఆప్ పాల్గొనడంలో అర్థం లేదు. సమయం వృథా చేసుకోవడమే అవుతుంది. అయితే, పార్టీ అధిష్ఠానమే దీనిపై అంతిమ నిర్ణయం తీసుకుంటుంది" అని ఆప్ ప్రతినిధి ప్రియాంక కాకర్ తెలిపారు.

## నాణ్యత, ధరలో బ్రెజిల్ కు ధీటుగా ఎపి పొగాకు



అమరావతి, : ప్రపంచంలోనే అత్యంత నాణ్యమైన పొగాకు పండించే దేశాల్లో బ్రెజిల్ ఒకటి. అయితే పొగాకు నాణ్యత, ధరలో ఏపీ రైతులు బ్రెజిల్‌తో పోటీ–పడు తున్నారు. కాగా కొవిడ్ ప్రభావంతో బ్రెజిల్, జింబాబ్వేలో రెండేళ్లుగా పొగాకు నిల్వలు తగ్గిన నేపథ్యంలో ఆయా దేశ వ్యాపారులు మన దేశం నుంచి కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపినట్లు– అధికారులు చెబుతున్నారు. అమెజాన్ అడవుల పరిధిలో వర్షాధారంతో ఈ పంటను సాగుచేస్తుంటారని, దీన్నే ప్రపంచవ్యాప్తంగా సిగరెట్ల తయారీలో వినియోగిస్తుం టారని వారంటు–న్నారు.

బ్రెజిల్‌లో నాణ్యమైన పొగాకు కిలో ధర మన నగదులో సుమారు రూ.240. ఇప్పుడు దేశంలోని మేలిమి రకం సరాసరి ధర రూ.210, గరిష్ఠ ధర కిలో రూ.275 పలికింది. ఈ ఏడాది ఆయా దేశాల్లో సాగు విస్తీర్ణం పెరిగినందున వచ్చే ఏడాది ఇవే ధరలు ఉంటాయని గ్యారంటీ–లేదని వారంటు–న్నారు. దీంతో రైతులు ఆచితూచి సాగు చేసుకోవాలని బోర్డు అధికారులు సూచిస్తున్నారు. బ్యారన్‌కు 37 క్వింటాళ్లకు పండేలా పంట వేసుకోవాలని వారంటు–న్నారు. బ్యారెన్లను, పొలాలను అధిక ధరలు పెట్టి కౌలుకు తీసుకోవద్దని సూచిస్తున్నారు. పొగాకుతో పాటు–ప్రత్యామ్నాయాలైన ఇతర ఆహార పంటలను కూడా వేసుకోవాలనివారు కోరుతున్నారు .ఇదిలా వుండగా, ఈ వారంలో అన్ని వేలం కేంద్రాల్లో అమ్మకాలు పూర్తిచేసే ఆలోచన లో అధికారులున్నారు. ఈసారి ధర కొంత ఆశాజనకంగా ఉన్న నేపథ్యంలో వచ్చే సీజన్‌లో ఎక్కువ కౌలుకు బ్యారెన్లు తీసుకుంటే ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముందని వారంటు–న్నారు. ఏపీలో ప్రధానంగా పొగాకు పండిస్తున్న ప్రకాశం జిల్లాలో ఎస్ఎల్ఎస్, ఎస్‌బీఎస్ పరిధిలో 11 వేలం కేంద్రాలున్నాయి. వీటిలో ఈ ఏడాది 87.27 మిలియన్ కిలోల పొగాకు ఉత్పత్తికి బోర్డు అనుమతి ఇచ్చింది. ఫిబ్రవరి 24న తొలిదశ, మార్చి 10న రెండో దశ కొనుగోళు ప్రారంభమయ్యాయి. ప్రారంభంలో కిలో గరిష్ఠ ధర రూ.200 కొనసాగింది. సుమా రు రెండు నెలలు వ్యాపారులు ఇదే సీలింగ్ పాటించారు. ఆ తరువాత క్రమంగా ధరలు పెరుగుతూ వచ్చాయి. గరిష్ఠంగా కిలో రూ.275కు చేరింది. ప్రస్తుతం తుది దశలోను మేలిమి రకం పొగాకు కిలో రూ.270కు పైగా నమోదు కావడం గమనార్హం. విదేశీ ఆర్డర్లు రావడంతో వ్యాపారుల మధ్య పోటీ– పెరిగి ఎవరికి వారే ధరలు పెంచారు. దీంతో మీడియం, లోగ్రేడ్‌లకు సైతం ఈ ఏడాది మంచి ధర లభించింది.

మీడియం గ్రేడ్‌కు సరాసరి ధర రూ.150 కు పైగా నమోదైంది. పొగాకు అమ్మకాలు సరాసరి ధర రూ.210కి పైగానే కొనసాగుతోంది. ఇప్పటికే జిల్లాలో అధికారిక, అనధికారిక పొగాకు కలిపి 110 మిలియన్ కిలోలకు పైగానే అమ్మకాలు జరిగాయి. ఈ నేపథ్యంలో రోజుకు 700లకు పైగా బేళ్లు వేలానికి వస్తున్నాయి. ధరలు ఆశాజనకంగా ఉండటంతో 2023 సీజన్‌కు విస్తీర్ణం పెంచుకునే ఆలోచనలో పొగాకు రైతులున్నారు.

ఆంధ్రా & తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఉన్న
మండలాలలో పొలిటికల్ లీడర్స్, ప్రామినెంట్ లీడర్స్
మరియు ఎన్జీవోస్‌ల నుండి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల
మీద ఒక 3 నిమిషాల నిడివిగల బైట్ తీసుకుని పంపించగల
సత్తాఉండి, స్వంత ద్విచక్ర వాహనం, హెచ్.డి. క్వాలిటీ ఉన్న
స్మార్ట్ ఫోన్ కలిగిన అభ్యర్థులు కావలెను.

వేతనం : 15,000/- P.M. + TA DA Actual

Forward applications through
WhatsApp to the following no

AP Contact
9441503772, 9000621111

TS Contact
9154958315,8886022523



మాస్టర్ కీ TV ఛానల్

Sneha TV
NEWS IS RIGHT

## విజయ సాయి రెడ్డిని కలిసిన చీరాలఎమ్మెల్యే,వైసీపీ ఇంచార్జ్



చీరాల, ఆగష్టు 16, ప్రజాపాలన : బాపట్ల కోన భవన్ నందు, వైసిపి కీలక నేత, బాపట్ల జిల్లా రీజనల్ కో-ఆర్డినేటర్, వైసీపీ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు విజయసాయిరెడ్డి ని, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ కరణం వెంకటేష్ లు, మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. చీరాల నియోజకవర్గం పరిస్థితులపై సమీక్షించారు. పార్టీ కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తున్నారంటూ, విజయసాయిరెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. వైసిపి ఇంచార్జ్ కరణం వెంకటేష్ ను అభినందిస్తూ, పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా, తీసుకోవలసిన చర్యలపై పలు సలహాలు, సూచనలు అందజేశారు.

## భక్తిశ్రద్ధలతో శ్రావణమాస ప్రారంభ పూజలు

వేటపాలెం, ఆగష్టు 16, ప్రజాపాలన : వేటపాలెం ఆణుమల్లి పేటలో వేంచేసియున్న,శ్రీ మహాలక్ష్మమ్మ చెట్టు మందిరం వద్ద, శ్రావణమాస ప్రారంభపూజలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారిని, పసుపు కుంకుమలతో, అంగ రంగ వైభవంగా అలంకరించారు. అమ్మవారికి పసుపు పూసి, భక్తి పారవశ్యంతో కుంకుమ దిద్ది, శ్రావణమాసానికి స్వాగతం పలుకుతూ, అందరికీ శుభం కలగాలని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు చుండూరు రాజ్యలక్ష్మి, కోడూరి కోటేశ్వరమ్మ, ప్రత్తి అనంతలక్ష్మి, చుండూరు తులసి, కోడూరి రాజేశ్వరి, మంజుల, రమాదేవి, జవ్వాజి లక్ష్మి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ అభివృద్ధికి హెచ్.ఎం.వీరాంజనేయులు కృషి ప్రశంసనీయం: కరస్పాండెంట్ ఆరె గిరిధర రెడ్డి


**ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు**




చీరాల, ఆగష్టు 16, ప్రజాపాలన : స్కూల్ అభివృద్ధికి, పూర్వ విద్యార్థులు చేయూతను అందించేందుకు, ముందుకు వచ్చేలా, హెచ్ఎం వీరాంజనేయులు చేసే కృషి ప్రశంసనీయమని, శ్రీ ఆరె రాఘవరెడ్డి మెమోరియల్ ఉన్నత పాఠశాల(రెడ్డి గారిస్కూల్), ప్రాథమిక పాఠశాలల కరస్పాండెంట్ ఆరె.గిరిధరరెడ్డి అన్నారు. స్కూల్ అభివృద్ధికి, ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు, కరస్పాండెంట్ గిరిధర్ రెడ్డి అందించే సహకారం, పూర్వవిద్యార్థులు అందించే చేయూత ఎన్నటికీ మరువలేనని, హెచ్.ఎం.కె.వీరాంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.చీరా ల విఠల్‌నగర్ లోని రెడ్డి గారి స్కూల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు, పదో తరగతిలో స్కూల్ ఫస్ట్, సెకండ్, వచ్చిన విద్యార్థులకు, ప్రతిఏటా తన తల్లిదండ్రుల పేరిట,హెచ్ఎం కె.వీరాంజనేయులు అందజేసే నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ప్రతిభచూపిన విద్యార్థినీ, విద్యార్థులకు సాయి సహకారంతో కూడా, నగదు ప్రోత్సాహక బహుమతులను, స్కూల్ కరస్పాండెంట్ ఆరే గిరిధర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా హెచ్ఎంవీరాంజనేయులు మాట్లాడుతూ, గౌతమివిద్యాసంస్థల యాజమాన్యప్రతినిధులు ముట్టే.వెంకటేశ్వర్లు(యం.వి), కె.వెంకట్రావు(కె.వి), ఇతర పూర్వవిద్యార్థులు స్కూల్ డయాస్ ఏర్పాటుకు, రు.40వేలతో పాటు, స్కూలు అభివృద్ధికి నిరంతరం అందజేస్తున్న చేయూత ఎన్నటికీ మరువలేమన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని, విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఆరె గిరిధర రెడ్డి, హైస్కూల్ హెచ్ఎం కె.వీరాంజనేయులు లతో పాటు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం అంజి రెడ్డి, సాయి, ఉపాధ్యాయ సిబ్బంది, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏ.పి.యూ.డబ్ల్యు.జె 67వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు

**ఆంధ్ర ప్రదేశ్ సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు**



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి ఆగస్టు16: ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 67వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు యూనియన్ సభ్యులకు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. 17 ఆగస్టు,1957 న ఏర్పడి, అప్పటినుంచి జర్నలిస్టుల సంక్షేమం కోసం "ఏ.పి.యూ.డబ్ల్యు.జె" నిరంతరం పాటుపడడం హర్షణీయమని కొమ్మినేని పేర్కొన్నారు. 67వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని "సేవ్ జర్నలిజం డే" అనే ఇతివృత్తంలో భాగంగా విలువలతో కూడిన జర్నలిజం గురించి మాట్లాడుకోవడం, రాష్ట్ర వ్యాప్తంగా సీనియర్ జర్నలిస్టులను సత్కరించడం మంచి నిర్ణయమని, అటువంటి కార్యక్రమాలు సి.ఆర్. మీడియా అకాడమీ నిత్యం కొనసాగిస్తోందని పేర్కొన్నారు. మీడియా రంగం ప్రస్తుతం ఎదుర్కొంటున్న పలు సవాళ్లకు విలువలతో కూడిన జర్నలిజం వైపు పయనించడం ఒక్కటే పరిష్కారమని, ఆ దిశ గా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. ఇందుకు అనుగుణంగా ఆంధ్ర ప్రదేశ్ సి.ఆర్. మీడియా అకాడమీ తన వంతు పాత్రను పోషిస్తోందని ఆయన తెలిపారు.

# తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో రెండు డబ్లింగ్ ప్రాజెక్టులకు రికార్డు స్థాయిలో నిధులు కేటాయింపు

## రూ. 7,539 కోట్ల నిధులతో పట్టలేక్కనున్న పట్టలేకకనున్న డబ్లింగ్ ప్రాజెక్టు

ఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ కమిటీ దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని ముదేడ్-మేడ్చల్ మహబూబ్ నగర్-డోన్ సెక్షన్ మరియు గుంటూరు-బీబీనగర్ సెక్షన్ల డబ్లింగ్ ప్రాజెక్టు రెండు ప్రధాన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపిందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తెలియజేశారు.

ఈ రెండు రైల్వేప్రాజెక్టులు పూర్తి చేయడం వల్ల రెండు తెలుగు రాష్ట్రాల ప్రయోజనాల కోసం కొత్త రైళ్లను ప్రవేశపెట్టడంతోపాటు అదనపు సరుకు రవాణాను సులభతరం చేస్తాయని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ప్రాంతంలో ఆర్థిక అభివృద్ధిని ప్రేరేపించే పరంగా ప్రాంతాల సామాజిక ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుంది .

ప్రాజెక్టు ముఖ్యాంశానలు :

1. ముదఖేడ్ – డోన్ డబ్లింగ్ ప్రాజెక్టు (417.88 కిమీ) ప్రతిపాదిత ప్రాజెక్ట్ ప్రస్తుత లైన్ సామర్థ్యాన్ని పెంచుతుంది తద్వారా రైలు కార్యకలాపాలను సజావుగా చేయడం మరియు సమయపాలనతో పాటు వ్యాగన్ టర్న్ రౌండ్ సమయాన్ని మెరుగుపరుస్తుంది.దీని ద్వారా రైళ్ల రద్దీని తగ్గించడానికి మరియు రైళ్ల సంఖ్య పెంచడానికి దోహదపడుతుంది.ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 4686.09 కోట్లు.దక్షిణ మధ్య రైల్వేలో పరిధిలోని ముదేడ్-డోన్ సెక్షన్ లో రూ.4686.09 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన 417.88 కి.మీ డబ్లింగ్ తక్షణ ప్రాజెక్టుకు రైల్వే మంత్రిత్వ శాఖ ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది .ఈ ప్రాజెక్ట్ గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీగారి నూతన భారతదేశం దార్శనికతకు అనుగుణంగా, భారతీయ రైల్వేలలో అత్యంత రద్దీగా ఉండే విభాగాలలో చాలా అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిని చేయడము ద్వారా రైళ్ల కార్యకలాపాలలో రద్దీని తగ్గించబోతోంది. ఈ ప్రాజెక్ట్ వలన ప్రాంత ప్రజలను వారి ఉపాధి/స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించే వివిద రంగాలలలో ప్రావీణ్యతను సృష్టించడం ద్వారా ' ఆత్మనిర్భర్'గా తీర్చిదిద్దుతున్నది. ఈ ప్రాజెక్ట్ "ప్రధాన్మంత్రి కౌశల్ వికాస్ యోజన " ద్వారా ప్రజల నైపుణ్యాభివృద్ధిను కూడా పెంచుతుంది.ఉత్తర మరియు -దక్షిణానికి వెళ్లే గూడ్స్ ట్రాఫిక్ ను కొత్త డబుల్ లైన్ సెక్షన్ ద్వారా మళ్లించడం వలన బల్హార్షా-కాజీపేట్-సికింద్రాబాద్ మరియు కాజీపేట -విజయవాడ సెక్షన్ల మధ్య ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తుంది. ఇది బల్హార్షా-రామగుండం-సికింద్రాబాద్-వాడి- గుంతకల్ సెక్షన్లకు బొగ్గు మరియు ఉక్కు రవాణాకు ప్రత్యామ్నాయ మార్గంగా ఉంటుంది. ఇప్పటికే రద్దీగా ఉండే మార్గాన్ని సులభతరంచేస్తూ భారతదేశంలోని దక్షిణ ప్రాంతాలు మరియు ఉత్తర ప్రాంతాల మధ్య ట్రాఫిక్‌ను పెంచుతుంది. ముదేడ్ – డోన్ విభాగం దేశంలోని ఉత్తర పశ్చిమ భాగాన్ని దక్షిణ ప్రాంతంతో కలుపుతుంది. సంవత్సరాలుగా, క్రమంగా పెరుగుతున్న డిమాండ్ కారణంగా, సరుకు రవాణా మరియు ప్రయాణీకుల రద్దీ రెండింటిలోనూ క్రమంగా పెరుగుదల ఉంది. ఈ క్లిష్టమైన ముదే?డ్-డోన్ సెక్షన్ లైన్ సామర్థ్య వినియోగం 167% ఉండడం వలన ప్రయాణీకులు మరియు సరకు రవాణా రైళ్ల నిలుపుదలకు దారితీస్తోంది. ఈ రద్దీగా ఉండే సెక్షన్ను డబ్లింగ్ చేయడం వలన రద్దీని తగ్గించడంలో సహాయపడుతుంది.ఈ ప్రాజెక్ట్ ద్వారా దిగువన ఉన్న ప్రధాన పారిశ్రామిక సమూహాలు / కారిడార్లు సేవలను పొందుతాయి:



బొగ్గు: రామగుండం , మంచిర్యాల మరియు మందమర్రి
ఆర్థిక కారిడార్లు: 1. రాయచూరు-దేవరకద్ర (ఈసీ-10)
2. కర్నూలు – పీలేరు (ఈసీ-17)
3. కొడంగల్-మహబూబ్‌నగర్ (ఈసీ-37)
4. అబ్దుల్లాపూర్‌పేట్-చిట్యాల (ఈసీ-6)
5. సంగారెడ్డి-హైదరాబాద్ (ఈసీ-23)
6.ముత్తంగి-మంచిరేవుల (ఈసీ) -6)
థర్మల్ పవర్ ప్లాంట్లు: పర్లి వద్ద మహాజెన్‌కో , కర్ణాటకలోని రాయచూర్ మరియు యెర్మరస్‌లో కెపిసిసి, ఆంధ్రప్రదేశ్‌లోని ముద్దనూరు వద్ద ఎపిజెన్‌కో ఆ ఎ ి ం
ధాన్యాలు: ముదే?డ్, బోధన్, నిజామాబాద్, కామారెడ్డి , జడ్చర్ల, మహబూబ్ నగర్ మరియు కర్నూలు పట్టణంఇండస్ట్రియల్ క్లస్టర్: హైదరాబాద్, నిజామాబాద్ , నాందేడ్ , మెదక్, కర్నూలు , గద్వాల్ , ఇటిక్యాల , గుండ్లపోచంపల్లి , బహదూర్పల్లి
గిడ్డంగులు % డ% శీతల గిడ్డంగులు: నిజామాబాద్ , బోధన్ , సారంగాపూర్ , బండమల్లారం , మహబూబ్ నగర్ మరియు గద్వాల్

ఈ డబుల్ లైన్ ప్రాజెక్ట్ ముఖ్య లక్షణాలు క్రింది విధంగా ఉన్నాయి:

| | | |
|---|---|---|
| 1. | లైన్ పొడవు | 417.88 కి.మీ |
| 2. | అంచనా వేసిన స్థూల వ్యయం | 4686.09 కోట్లు |
| 3. | జంక్షన్ స్టేషన్ల సంఖ్య | 06 సం |
| 4. | క్రాసింగ్ స్టేషన్ల సంఖ్య | 39 సం |
| 5. | హాల్ట్ స్టేషన్ల సంఖ్య | 20 సం |
| 6. | కవర్ చేయబడిన రాష్ట్రాలు | మహారాష్ట్ర (49.15 కిమీ), తెలంగాణ (294.82 కిమీ) ఆంధ్రప్రదేశ్ (73.91 కిమీ) |
| 7. | గరిష్టంగా అనుమతించదగిన వేగం | 130 కి.మీ |
| 8. | ముఖ్యమైన వంతెనలు ( సంఖ్య ) | 06 |
| 9. | ప్రధాన వంతెనలు ( సంఖ్య ) | 34 |
| 10. | చిన్న వంతెనలు ( సంఖ్య ) | 653 |
| 11. | లెవెల్ క్రాసింగ్ | 117 |
| 12. | (విస్తరణ ) | 32 |
| 13. ట్రాక్షన్ | ఎలక్ట్రిక్ (ఓ ఎచ్ ఈ 2 25కెవి ట్రాక్షన్) | |

కవర్ చేయబడిన జిల్లాలు :
ప్రాజెక్ట్ దీని ద్వారా వెళ్లుతుంది:



మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాబీ
తెలంగాణలోని నిజామాబాద్ , కామారెడ్డి , మెదక్ , మేడ్చల్ మల్కాజిగిరి , మహబూబ్నగర్ , వనపర్తి జోగులాంబ మరియు గద్వాల్ జిల్లాలు
ఆంధ్ర ప్రదేశ్ లోని కర్నూలు జిల్లా .

ప్రయోజనాలు :
ప్రాజెక్ట్ ఈ క్లిష్టమైన మరియు అధిక రైళ్ల సెక్షన్ లో రద్దీని తగ్గిస్తుంది.
ఇది సెక్షన్ లోకి కొత్త రైళ్లు ప్రవేశ పెట్టడానికి మార్గం సుగమం చేస్తుంది.
ఇది దేశంలోని ఉత్తర మరియు పశ్చిమ ప్రాంతాల మధ్య దక్షిణ ప్రాంతంతో అనుసంధానాన్ని బలోపేతం చేస్తుంది.
ఇది రైళ్ల సగటు వేగాన్ని మెరుగుపరచడంలో మరియు సెక్షన్లో నిలుపుదలను తగ్గించడంలో సహాయపడుతుంది.
ఇది ప్రాంతం యొక్క సామాజిక-ఆర్థిక అభివృద్ధికి సహాయం చేస్తుంది మరియు దాని ద్వారా సేవలందిస్తున్న ప్రాంతంలోని పారిశ్రామిక మరియు వ్యవసాయ సమూహాలకు ప్రధాన పూరకంగా పనిచేస్తుంది.

2.గుంటూరు – బీబీనగర్ డోన్ డబ్లింగ్ ప్రాజెక్టు (239 కిమీ)
గుంటూర్ – బీబీనగర్ డబ్లింగ్ ప్రాజెక్ట్ (239 కి.మీమేర )
ప్రభుత్వం ఆమోదం:
ప్రతిపాదిత ప్రాజెక్ట్ ప్రస్తుత లైన్ సామర్థ్యాన్ని పెంచుతుంది తద్వారా రైలు కార్యకలాపాలను సజావుగా చేయడం మరియు సమయపాలనతో పాటు వ్యాగన్ టర్న్ రౌండ్ సమయాన్ని మెరుగుపరుస్తుంది.
దీని ద్వారా రైళ్ల రద్దీని తగ్గించడానికి మరియు రైళ్ల సంఖ్య పెంచడానికి దోహదపడుతుంది.
నిర్మాణ సమయంలో సుమారుగా 75 లక్షల మ్యాన్ డేస్ వరకు ప్రత్యక్ష ఉపాధిని కూడా సృష్టిస్తుంది.
ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 2853.23 కోట్లు.
దక్షిణ మధ్య రైల్వేలో రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతిపాదించిన "గుంటూరు – బీబీనగర్ (239.00 కి.మీ)" డబ్లింగ్ ప్రాజెక్టుకు రూ. 2,853.23 కోట్ల అంచనా వ్యయంతో ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది . ఈ ప్రాజెక్టు ద్వారా నిర్మాణ సమయంలో దాదాపు 75 లక్షల మ్యాన్ డేస్ వరకు ప్రత్యక్ష ఉపాధి లభిస్తుంది. ఈ ప్రాజెక్ట్ గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీగారి నూతన భారతదేశం దార్శనికతకు అనుగుణంగా, భారతీయ రైల్వేలలో అత్యంత రద్దీగా ఉండే విభాగాలలో చాలా అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిని చేయడము ద్వారా రైళ్ల కార్యకలాపాలలో రద్దీని తగ్గించబోతోంది. ఈ ప్రాజెక్ట్ వలన ఈ ప్రాంత ప్రజలను వారి ఉపాధి/స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించే వివిద రంగాలలలో ప్రావీణ్యతను సృష్టించడం ద్వారా ' ఆత్మనిర్భర్'గా తీర్చిదిద్దుతున్నది. ఈ ప్రాజెక్ట్ "ప్రధాన్మంత్రి కౌశల్ వికాస్ యోజన " ద్వారా ప్రజల నైపుణ్యాభివృద్ధిను కూడా పెంచుతుంది. గుంటూరు– బీబీనగర్ సెక్షన్ ( 239 కి.మీ) భారతదేశంలోని దక్షిణ మరియు తూర్పు భాగాలను (ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా మొదలైనవి) భారతదేశంలోని మధ్య మరియు పశ్చిమ భాగానికి ( తెలంగాణ , కర్ణాటక, మహారాష్ట్ర మొదలైనవి) కలుపుతుంది. ఇది సికింద్రాబాద్ నుండి గుంటూరు/విజయవాడకు దగ్గరైన మార్గం మరియు సెక్షన్ డబ్లింగ్ చేయడం వలన సికింద్రాబాద్ మరియు గుంటూరు/విజయవాడ మధ్య చలనశీలత మెరుగుపడుతుంది. గుంటూరు– బీబీనగర్ మార్గం సికింద్రాబాద్ మరియు విజయవాడ మధ్య ప్రత్యామ్నాయ మార్గం, ఇది కాజీపేట , వరంగల్ మరియు ఖమ్మం మీదుగా వెళ్ళే మార్గములోని అధిక రద్దీ మరియు ఒత్తిడిని నివారించే మార్గం.గుంటూరు-బీబీనగర్ సెక్షన్ లైన్ కెపాసిటీ వినియోగం 148.25%. ఈ విభాగంలో నిలుపుదల వల్ల ప్యాసింజర్, గూడ్స్ రైళ్లు నడపడములో ఇబ్బంది కలుగుతో%శీ%ది . గత కొన్ని సంవత్సరాలుగా, భారతదేశం యొక్క దక్షిణ మరియు తూర్పు ప్రాంతాల నుండి భారతదేశంలోని మధ్య మరియు పశ్చిమ ప్రాంతాలకు సరుకు రవాణా మరియు ప్రయాణీకుల రద్దీ పెరుగుతోంది. ఈ విభాగాన్ని డబ్లింగ్ చేయడం వల్ల సెక్షన్లో రద్దీ సడలింపుతో పాటు ప్రయాణీకుల మరియు సరుకు రవాణా కస్టమర్ల కోసం ఎప్పటికప్పుడు పెరుగుతున్న రవాణా అవసరాల డిమాండ్ను తీర్చడం సులభతరం అవుతుంది.

కవర్ చేయబడిన జిల్లాలు :
ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు %డ% పల్నాడు జిల్లాలు మరియు తెలంగాణలోని నల్గొండ %డ% యాదదాద్రి-భువనగిరి జిల్లాల గుండా వెళుతుంది . ఈ జిల్లాల మొత్తం వైశాల్యం 23,180.38 చ.కి.మీ. ఈ జిల్లాల్లో 1,070 గ్రామాలు ప్రాజెక్ట్ ప్రాంతానికి సమీపంలో ఉన్నాయి. ఈ జిల్లాల్లో మొత్తం జనాభా 80,77,172 ప్రాజెక్ట్ ప్రాంతానికి సమీపంలో ఉన్న ముఖ్యమైన పట్టణాలు, నగరాలు హైదరాబాద్ ( బీబీనగర్ నుండి 30 కి.మీ ), నల్గొండ , నకిరేకల్ , నార్కట్పల్లి , భువనగిరి , చిట్యాల్ , మిర్యాల్గూడ , హుజూర్నగర్ , దాచేపల్లి , పిడుగురాళ్ల , సత్తెన్నపల్లి , గుంటూరు మరియు విజయవాడ ( గుంటూరు నుండి 30 కి.మీ.)

ప్రయోజనాలు :
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్లో మరియు దేశంలోని ఇతర ప్రాంతాలతో ప్రజల నిరంతరాయంగా రాకపోకలను సులభతరం చేస్తుంది .
సికింద్రాబాద్ మరియు గుంటూరు/విజయవాడ స్టేషన్ల మధ్య నడిచే వివిధ రైళ్ల ప్రయాణ సమయాన్ని కూడా తగ్గిస్తుంది .
గుంటూరు– బీబీనగర్ సెక్షన్ను డబ్లింగ్ చేయడం వల్ల సెక్షన్ సామర్థ్యం పెరుగుతుంది. తద్వారా మరిన్ని గూడ్స్ మరియు ప్యాసింజర్ రైళ్లను వ్యవస్థలో ప్రవేశపెట్టవచ్చు.
ప్రాజెక్ట్ ఫోకస్ దృష్ట్యా ఈ ప్రాజెక్ట్ అధిక సామాజిక-ఆర్థిక ఔచిత్యాన్ని కలిగి ఉంది, ఈ ప్రాంతంలో ఆర్థిక అభివృద్ధిని ప్రేరేపించడం మరియు వస్తువులు మరియు ప్రజల కోసం సాఫీగా కదలికను సులభతరం చేయడం.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



రాయచోటి :ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ ఆఫీసు లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి . ఈ వేడుకలలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అస్లం ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈశ్వర్ రెడ్డి , రాయచోటి ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి షాజహాన్ , కోశాధికారి దాము, గౌరవ అధ్యక్షులు చాంద్ బాషా, లక్కిరెడ్డిపల్లె ఇంచార్జ్ బాబు, అంజి బాబు, రామమోహన్, చిన్నమండెం ఇన్చార్జ్ జబీబుల్లాఖాన్,శేషాద్రి నాయుడు,ఆఫీజ్,నాదర్ బేగ్, ఆఫ్తాబ్,రెడ్డి గణేష్, అజ్మతుల్లా, జాకీర్, ఓబుల్ రెడ్డి, పెద్ద రెడ్డయ్య, అబ్బాస్, అనస్, రహంతుల్లా,రెడ్డయ్య,దర్బార్, అంజిరెడ్డి,మహమ్మద్ రఫీ, సాధిక్, మహమ్మద్ ఇలియాస్, మోయిన్, అబ్బు, బర్కత్, తదితరులు పాల్గొని స్వీట్లు పంచుకొని సంబరాలు సంబరాలు చేసుకున్నారు .

## ముందస్తు సర్వేలతో పార్టీలు

విజయవాడ, ఆగస్టు 16, :ముందస్తు సర్వే ఫలితాలపై అత్యుత్సాహం ప్రదర్శించకూడదని ఏపీలో అధికార పార్టీ భావిస్తోంది. ఇటీవల కాలంలో వరుస సర్వేల్లో సానుకూల ఫలితాల రావడాన్ని ఎక్కువ హైలైట్ చేయకూడదని వైసీపీ అధిష్టానం భావిస్తోంది. అధికార వైఎస్సార్సీపీకి అనుకూలంగా వచ్చే ఎన్నికల ఫలితాలపై అప్రమత్తంగా ఉండాలని ఆ పార్టీ భావిస్తోంది. ఇటీవల కొంత కాలంగా రకరకాల సంస్థలు వైసీపీ విజయావకాశాలపై అనుకూలంగా ఫలితాలను వెల్లడిస్తున్నాయి. ఈ ఫలితాలను వైసీపీ సోషల్ మీడియా బృందాలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాయి. కర్ణాటక ఎన్నికల ఫలితాలతో పోల్చి అయా సర్వే సంస్థలు వెలువరించిన నివేదికలు నిజమేనని వైసీపీ సోషల్ మీడియా బృందాలు కాంపెయిన్ చేస్తున్నాయి.కొద్ది రోజుల క్రితం ఏపీలో వైసీపీ గెలుపు ఖాయం అంటూ ఓ సంస్థ సర్వే ఫలితాలను ప్రకటించింది. 135 స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థులు గెలుస్తారంటూ ఫలితాలను ప్రకటించారు. గతంలో కర్ణాటక ఎన్నికల ఫలితాల్లో ఆ సంస్థ వెలువరించిన ఫలితాలకు అనుగుణంగానే ఎన్నికల్లో రిజల్ట్ రావడంతో చూడ్డానికి విశ్వసనీయంగానే ఉందని వైసీపీ వర్గాలు భావించాయి. దీంతో పెద్ద ఎత్తున ఆ సర్వే ఫలితాలను సోషల్ మీడియాలో ట్రోల్ చేశాయి.ఇలా ఒక సర్వే ఫలితాలు వెలువడిన కొద్ది రోజులకే ఇంకో సంస్థకు చెందిన సర్వే ఫలితాలు వెలువడ్డాయి. అందులో కూడా వైసీపీకి అనుకూలంగా కాస్త అటుఇటుగా ఫలితాలను ప్రకటించారు. ఒకే సమయంలో వేర్వేరు సంస్థలు తమ పార్టీకి అనుకూలంగా ముందస్తు ఫలితాల సరళిని ప్రకటించడంతో వైసీపీ నేతల సంతోషానికి అడ్డు లేకుండా పోయింది.2019 ఎన్నికల్లో 151 స్థానాల్లో రికార్డు స్థాయి విజయాన్ని సాధించింది. వచ్చే ఎన్నికల్లో వై నాట్ 175 అంటూ ముఖ్యమంత్రి పార్టీ క్యాడర్‌ను ఉత్సాహ పరుస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని స్థానాల్లోను తమ పార్టీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో సర్వే ఫలితాలు ముఖ్యమంత్రి చెబుతున్నట్లు 175కు, గత ఎన్నికల్లో గెలిచిన 151 స్థానాలకు దగ్గరగా లేకపోయినా సర్దుకుపోతున్నారు. మళ్లీ తమ పార్టీకే గెలుపు అనే ఉత్సాహం మీద ఉన్న ఆ పార్టీ నేతలకు ఈ సర్వే ఫలితాలు తమను ట్రాప్‌లో?కి దింపే ప్రయత్నాలు అని అనుమానం వచ్చినట్టు చెబుతున్నారు.ప్రస్తుతం ఏపీలో టీడీపీ, జనసేన మధ్య ఎలాంటి అవగాహన కుదరలేదు. ఎన్నికల నాటికి ప్రభుత్వ వ్యతిరేక ఓటు బ్యాంకు చీలనివ్వకూడదని మాత్రం పవన్ కళ్యాణ్ పదేపదే చెబుతున్నారు. ప్రస్తుతం వెలువడుతున్న సర్వే ఫలితాలన్ని పార్టీలు వేర్వేరుగా పోటీ చేసినప్పుడు వచ్చే ఫలితాలని అయా సంస్థలు చెబుతున్నాయి. ఎన్నికలు దగ్గరపడే సమయానికి పార్టీల మధ్య రాజకీయ అవగాహన, ఒప్పందం కుదిరి ఫలితాలు తారుమారైనట్లు సర్వే ఫలితాల్లో చూపిస్తారనే సందేహం తలెత్తింది

# తిరుమల నడక మార్గంలో ఆంక్షలు



తిరుమల, ఆగస్టు 16, : శేషాచలంలోని చిరుతలు నడక మార్గం వైపు వస్తుండటంతో వెంకన్న భక్తుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. నడక మార్గంల్లో చిరుతలు, క్రూర మృగాల కదలికలు భక్తుల్ని మరింత కలవర పెడుతుంది. దాంతో టీటీడీ అప్రమత్తమైంది. నడక మార్గంలో సెక్యూరిటీని పెంచడంతోపాటు పలు కీలక నిర్ణయాలను అమలు చేయాలని నిర్ణయించింది. అటివీశాఖ నివేదిక ఆధారంగా నడకదారిలో సెక్యూరిటీకి ప్రియారిటీ ఇస్తోంది. ఈ క్రమంలోనే సరికొత్త ఆలోచనలను తెర మీదికి తెచ్చింది.అదివో అల్లదివో.. అంటూ తిరుమల శ్రీవారిని కీర్తిస్తూ కొండెక్కుతున్న భక్తులకు ఇప్పుడు నడక మార్గంలో పలు ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. ఆపదమొక్కుల స్వామి శ్రీ వెంకటేశ్వరుడి మొక్కులు తీర్చుకునేందుకు అలిపిరి నడక మార్గం, శ్రీవారి మెట్టు మార్గంలో కొండెక్కే భక్తులు భద్రతపరంగా టిటిడి తీసుకున్న నిర్ణయాలను ఇకపై తూచా తప్పక పాటించాల్సి ఉంది. చిరుతల వరుస దాడులు, క్రూర మృగాల సంచారంతో అప్రమత్తమైన టిటిడి భక్తులకు భద్రతపై భరోసా ఇచ్చేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంది. అటివిశాఖ వైల్డ్ లైఫ్ అడిషనల్ పీసీసీఎఫ్ శాంతిప్రియా పాండే నేతృత్వంలోని ఎక్స్‌పర్ట్స్ కమిటీ ఇచ్చిన నివేదికపై టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమావేశం చర్చించింది. ఈ సిఫారసులను పరిశీలించిన టిటిడి పలు కీలక నిర్ణయాలను తీసుకుంది. భక్తుల భద్రత విషయంలో రాజీ ప్రసక్తే లేదన్న నిర్ణయానికి వచ్చింది. ఖర్చు ఎంతైనా భరించేందుకు టీటీడీ సిద్ధమైంది. భక్తుల సేఫ్టీకి ప్రియాలిటీ ఇస్తూ తీసుకున్న నిర్ణయాలను ప్రకటించింది.ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మాత్రమే 12 ఏళ్ల లోపు వయస్సు ఉన్న పిల్లలను నడక మార్గంలో అనుమతించాలని నిర్ణయించింది. రాత్రి 10 గంటల దాకా పెద్దలకు నడక మార్గంలో అనుమతి ఉంటుందని పేర్కొంది. అలిపిరి నుంచి తిరుమల వరకు ఉన్న 7.6 కిలోమీటర్ల నడక మార్గంలో 3550 మెట్లు ఉండగా వెంకన్న సన్నిధికి చేరుకునేందుకు భక్తుడికి 4 గంటలకు పైగానే సమయం పడుతుంది. శ్రీవారి మెట్టు మార్గం నుంచి తిరుమల కొండకు చేరెందుకు 2.1 కిలోమీటర్లు ఉండగా 2,388 మెట్లు ఎక్కాల్సి ఉంది. ఇప్పుడు ఈ రెండు మార్గాల్లో వెళ్లే భక్తులకు క్రూర మృగాల భయం హడలెత్తిస్తోంది. దీంతో ఎన్నో ఆలోచనలకు నిర్ణయాలకు తెర తీసిన టిటిడి సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళ్తోంది.కాలిబాటన వెళ్లే ప్రతి ఒక్కరికీ ఊతకర్రను ఇవ్వాలన్న కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టింది. ప్రతి భక్తుడి చేతిలో ఉండే ఊతకర్ర ఎంతగానో ఉపయోగ పడుతుందని భావిస్తోంది. ఈ మేరకు ఊతకర్రలను కూడా సిద్ధం చేస్తుంది. కొనుగోలు చేసి అందుబాటులోకి తీసుకొస్తుంది. ఇక ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఘాట్ రోడ్డులో బైక్ లకు అనుమతించనున్న టిటిడి.. ఇప్పటికే ఈ నిబంధన కచ్చితంగా అమలు చేస్తుంది. భక్తులు గుంపులు గుంపులుగానే నడక మార్గాల్లో వెళ్ళాలని కోరుతోంది. నడక మార్గంలో భక్తులు జంతువులకు తినుబండారాలు ఇవ్వడం నిషేదించిన టిటిడి.. అలాంటి అమ్మకాలు జరిపే వారిపై చర్యలు తీసుకుంటామని కూడా వార్నింగ్ ఇస్తోంది. అలిపిరి నుంచి తిరుమల వరకు 500 కెమెరా ట్రాప్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్న టిటిడి.. నడక మార్గంలో ఇరువైపుల ఫోకస్ లైట్స్ ఏర్పాటు చేయాలన్న నిర్ణయానికి వచ్చింది. నడక మార్గం ఇరువైపులా వ్యూ లైన్స్ ఏర్పాటుచేసి, పొదలు లేకుండా చేస్తుంది. పొదల్లో పొంచి ఉన్న చిరుతలు బయటికి వస్తే దూరం నుంచే కనిపించే విధంగా ఈ నిర్ణయం తీసుకుంది.మరోవైపు రోప్ పార్టీలతో బందోబస్తు, చిరుతలు, క్రూర మృగాలు అటాక్ చేసే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో వెటర్నరీ టీమ్స్ ఏర్పాటు చేయనుంది. ఇందుకయ్యే ఆర్థిక వనరులన్నీ టిటిడి సమకూర్చనుండగా నిర్వహణ బాధ్యత అటవీ శాఖ చేపట్టనుంది. ఇక నడకమార్గంలో ఫెన్సింగ్ పై కేంద్ర అధ్యయన కమిటీ సలహా మేరకు నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెపుతున్న టిటిడి.. అలిపిరి, గాలి గోపురం, 7 వ మైలు ప్రాంతాల్లో ప్రమాదాలపై భక్తులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోనుంది.

# ఎన్నికల తాయిలాల కోసం జగన్ కసరత్తు...

విజయవాడ, ఆగస్టు 16, :ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సరిగ్గా పది నెలల సమయం ఉంది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైఖరి చూస్తుంటే ముందస్తు ఎన్నికలకు వెళ్లే సూచనలు కనిపించడం లేదు. ఎన్నికల సమయానిక్? జగన్ వ్యూహాల గురించే ప్రతిపక్షాలు టెన్షన్ పడుతున్నాయి. అధికారంలో ఉన్న పార్టీపై ప్రజల్లో కొంత వ్యతిరేకత ఉంటుంది. అన్ని వర్గాలనూ సంతృప్తి పరచడం ఏ ప్రభుత్వానికి సాధ్యం కాదు. ఈ విషయం అర్థమైన కేసీయార్ ఎన్నికలకు ముందు వరాలు ప్రకటించడం ప్రారంభించారు. అధికారంలో ఉండటం అనే అడ్వాంటేజీని కేసీయార్ తీసుకుంటున్నారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం, వీఆర్వోలను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చడం, మైనారిటీ కుటుంబాలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించడం లాంటి అస్త్రాలతో తనకు దూరమవుతున్న వర్గాలను ఆకట్టుకునే ప్రయత్నాలను ఆయన మొదలు పెట్టారు. ప్రభుత్వంపై విమర్శల వర్షం ఆర్టీసీ ఉద్యోగులు ఓ రెండేళ్ల కిందట సమ్మె చేశారు. దానిని కేసీయార్ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా అణచివేసింది. ఒక్క డిమాండ్ కూడా అమలు కాకుండానే ఆర్టీసీ కార్మికులంతా సమ్మె విరమించి ఉద్యోగాల్లో చేరిపోయారు. ఈ విషయంలో వారికి తన మీద కోపం ఇంకా ఉందనే విషయం కేసీయార్‌కు తెలుసు. అందుకే వాళ్లందరినీ ప్రభుత్వంలో విలీనం చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇక ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ కమిషన్‌ను కూడా ఆయన త్వరలోనే నియమించవచ్చు,. ఈ లోగా మధ్యంతర భృతి ప్రకటించి, ఉద్యోగుల మద్దతు కూడా పొందవచ్చు. మరిన్ని వర్గాలను సంతృప్తి పరుస్తూ మరికొన్ని విధాన నిర్ణయాలను కూడా కేసీయార్ ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉంది. ఈ బాటలోనే ఏపీలో జగన్ కూడా పయనిస్తారా? అనే ప్రశ్నకు అవుననే సమాధానమిస్తున్నారు రాజకీయ పరిశీలకులు. ఈ సారి గెలవడం జగన్‌కు అత్యంత కీలకం. విశాఖను పాలనా రాజధానికిగా మార్చాలన్నా, తెలుగుదేశాన్ని మరింత బలహీన పరచాలన్నా, తన సంక్షేమ పథకాలతో సాలిడ్ ఓట్ బ్యాంక్ ఏర్పాటు చేసుకోవాలన్నా మరో ఐదేళ్లు తానే అధికారంలో ఉండాలి అనేది జగన్ ఉద్దేశం. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు కాకుండా మరిన్ని కొత్తవి ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పుడు అమలు చేస్తున్న కొన్ని పథకాల ఆర్థిక సాయాన్ని కూడా పెంచే అవకాశం ఉంది. అలాగే 2022లో ప్రకటించిన పీఆర్సీపై ప్రభుత్వ ఉద్యోగలంతా తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. మధ్యంతర భృతి ప్రకటించి వాళ్లను మచ్చిక చేసుకునే అవకాశం ఉంది. పట్టణాల్లో ఉద్యోగులకు ఇళ్ల స్థలాలను తక్కువ రేటుకు అందించడం ద్వారా కూడా వాళ్ల మద్దతు సంపాదించే ప్రయత్నం ఇప్పటికే మొదలు పెట్టారు. ప్రభుత్వ పథకాలు అందని వారంతా జగన్‌పై తీవ్ర అసంతప్తి ఉన్నారు. అభివృద్ధి జరగడం లేదని ఆరోపిస్తున్నారు. అందుకే ఇటీవల విశాఖపట్నంలో ఓ పారిశ్రామిక సదస్సు ఏర్పాటు చేసి, పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నం చేశారు. ఇక ఎన్నికల సమయానికి ఎన్ని పథకాలు జగన్ బుర్రలోంచి బయటకు వస్తాయో చూడాలి. ఏపీలోని వైకాపాకు, తెలుగుదేశం, దాని మిత్రపక్షాలకు ఈ ఎన్నికలు చావో రేవో!




S.JAGANMOHAN REDDY

# 19 వరకు పవన్ యాత్ర..



విశాఖపట్టణం, ఆగస్టు 16, :జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి విజయ యాత్ర మూడో విడత కొనసాగుతుంది. ఈ నెల 10వ తేదీన విశాఖపట్నంలో ప్రారంభమైన వారాహి విజయయాత్ర ఐదు రోజులపాటు కొనసాగింది. విశాఖతో పాటు గాజువాకలో వారాహి యాత్ర నిర్వహించిన పవన్.. ఈ రెండు ప్రాంతాల్లో జరిగిన బహిరంగ సభల్లో ప్రసంగించారు. ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసారు. విశాఖపట్నంలో రుషికొండ పరిశీలనకు వెళ్లి సర్కారుపై తీవ్ర విమర్శలు చేసారు పవన్ కళ్యాణ్. గత రెండు టూర్ల కంటే మూడో విడత యాత్రలో విమర్శల డోస్ పెంచారు. విశాఖలో భూకబ్జాలు పెరిగిపోయాయని.. స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీతో పాటు సీఎం జగన్ పై అనేక ఆరోపణలు గుప్పించారు. పవన్ వ్యాఖ్యలపై అధికార పార్టీ కూడా అంతే గట్టిగా స్పందించింది. ఐదు రోజులపాటు జరిగిన యాత్ర మొత్తం టెన్షన్ వాతావరణంలో సాగింది. జూన్ లో వారాహి యాత్ర ప్రారంభించిన తర్వాత ఉమ్మడి గోదావరి జిల్లాల్లో మొదటి రెండు యాత్రలు జరిగాయి. అప్పటి నుంచి పవన్ కేవలం వారాహి ద్వారా మాత్రమే రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. అయితే, మంగళగిరి స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పవన్.. తిరిగి విశాఖలో పర్యటించనున్నారు. ఈసారి వారాహి లేకుండా పర్యటన జరగనుంది. గాజువాక సభ తర్వాత వారాహి వాహనాన్ని మంగళగిరి పార్టీ ఆఫీస్ కు తరలించారు. వారాహి విజయ యాత్ర మూడో విడత విశాఖలో ప్రారంభించిన పవన్ కళ్యాణ్ ఆగస్ట్ 15న అమరావతి వెళ్లారు. ముందుగా నిర్ణయించుకున్న షెడ్యూల్ ప్రకారం ఆగస్ట్ 19 వ తేదీ వరకూ విశాఖలో పవన్ పర్యటన కొనసాగనుంది. అయితే మధ్యలో ఒకరోజు బ్రేక్ తర్వాత తిరిగి పవన్ తన పర్యటన కొనసాగించనున్నారు. విశాఖపట్నం పర్యటనలో మిగిలిన రోజులు వారాహి వాహనం లేకుండానే పవన్ పర్యటన కొనసాగనుంది. షెడ్యూల్ ప్రకారం విశాఖపట్నం జిల్లాలో రెండు చోట్ల మాత్రమే బహిరంగ సభలున్నాయి. ఆ రెండు సభలు ఇప్పటికే పూర్తయ్యాయి. మిగిలిన రోజుల్లో షెడ్యూల్ ప్రకారం ఎలాంటి బహిరంగ సభలు లేవు. మిగిలిన నాలుగు రోజుల పర్యటనలో కేవలం క్షేత్రస్థాయి పర్యటనలు, పార్టీ సమావేశాలు ఉన్నాయి. రుషి కొండ పర్యటనకు వెళ్లిన విధంగానే వారాహి బదులు ఇతర కార్లలో క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తారని పార్టీవర్గాలు చెబుతున్నాయి. అంతే తప్ప వేరే ఇతర కారణాలు లేవంటున్నారు పార్టీ నాయకులు. అవసరం ఉన్నప్పుడే వారాహి వాహనాన్ని బయటకు తీస్తామని తెలిపారు.ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం పవన్ కళ్యాణ్ యాత్ర ఆగస్టు 10వ తేదీ నుంచి 19వ తేదీ వరకు జరగనుంది. ఈ యాత్రలో భాగంగా క్షేత్ర స్థాయి పరిశీలనలు, విశాఖలో చోటు చేసుకొంటున్న భూకబ్జాలకు సంబంధించిన పరిశీలనలు ఉంటాయని ముందుగా నిర్ణయించారు. ఇప్పటికే బహిరంగ సభలు ముగియడంతో 19వ తేదీ వరకూ వివిధ కార్యక్రమాల్లో పాల్గొనను న్నారు. ఆగస్టు 17వ తేదీన విశాఖలో జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించను న్నారు.18 లేదా 19వ తేదీన స్థానిక నేతలు, ముఖ్య నాయకులతో పార్టీ సమావేశంలో పాల్గొంటారు. అవసరమైతే ఒకటి రెండు రోజులు పర్యటన పొడిగించే అవకాశం ఉందని జనసేన పార్టీ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఉత్తరాంధ్రపై దృష్టి పెట్టిన పవన్ కళ్యాణ్ మరోసారి విశాఖ పర్యటన ద్వారా పార్టీ బలోపేతానికి నేతలకు దిశానిర్దేశం చేయనున్నట్లు తెలుస్తోంది

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 17, ఆగష్టు 2023

# రాజ్యాంగం- రాజకీయం ఒక్కటైతే?

విజ్ఞులైన పాఠక మహోదయాలకు 77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. నేడు జెండా పండుగ సంబురాలు చేసుకుంటున్న మనం సంబురాలతోపాటు ఒక సమాలోచన చేయాలి. ఒక స్వతంత్ర జాతిగా మన బాధ్యతలను మననం చేసుకోవలసిన సందర్భం ఇది.సంబురం అయ్యాక, మన గమ్యం ఎటు అనే ప్రశ్న వేసుకోవాల్సిన సమయం. అయితే, ఆలోచించేవారికి వేడుక ముగిశాక ఒక వేదన మిగులుతుంది. మనం ఎంతో జాగ్రత్తగా నిర్మించుకున్న రాజ్యాంగం రాజకీయాలకు బలైంది. దానికన్నా ముందు ఒక ముఖ్యమైన సంగతి ఉంది. ఈ రోజు ప్రశ్నించటం ప్రతిపక్షాలకే పరిమితమైంది. అయితే. ప్రభుత్వం ఏం చేసినా వ్యతిరేకించాలన్న ధోరణిలో ఉంటుంది ప్రతిపక్షం ఈ మధ్య కాలంలో. ప్రజలు ఓటు వేసిన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. ప్రజల విశ్వాసం పొందలేని పార్టీ ప్రతిపక్షమవుతుంది. ప్రజలు ఎన్నికల్లో గెలిపించిన పార్టీ పరిపాలన చేస్తుంది గనక పరిపాలనలో ఉన్న దోషాలను ఎత్తిచూపటం ప్రతిపక్షాల పని. పనికి అడ్డు తగలటం తప్పు.మనతో పాటుగా మరికొన్ని శాసనసభలకు త్వరలో ఎన్నికలు జరుగనున్నాయి. ఇది విచ్చలవిడిగా డబ్బులు పంచే సీజన్. 'హామీల పండుగ' సీజన్ కూడా. నది లేకపోయినా బ్రిడ్జి నిర్మిస్తామని హామీలు గుప్పించే రోజులివి. ఎందుకంటే మనది ఎన్నికల ప్రజాస్వామ్యం! ధన బలానికి, కండ బలానికి గట్టిగా 'నో' చెప్పవలసిన సమయం ఇది. లేకపోతే వచ్చే ఐదేండ్లూ ఐదు వేళ్లతో నోటికి తాళం వేసుకోవాలి. అందుకే నేడు దేశస్థితిని గురించి కాస్త లోతుగా ఆలోచించవలసిన సందర్భం ఇది. భారతీయులందరూ నిశితంగా పరిశీలించవలసిన అంశాలు చాలా ఉన్న కీలక సమయం ఇది. స్వతంత్ర భారత దేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పాటుచేసుకున్న ప్రభుత్వ వ్యవస్థ వల్ల అభివృద్ధి సాధించి, ప్రగతిపథంలో పయనించి ప్రపంచంలో భారతదేశానికి గౌరవప్రదమైన స్థానం సంపాదించటానికి మనం ఎన్నుకున్న ఆయుధం రాజ్యాంగం. ఇది కోట్లాదిమంది కలలకు రూపం ఇచ్చిన ఉత్కృష్టమైన దార్శనిక ఉపదేశం. అంతటి మహోన్నతమైన నేపథ్యం, చారిత్రక విశిష్టత గల మన రాజ్యాంగం స్వార్థపూరిత, సంకుచిత రాజకీయాలతో కలుషితమవుతున్నది. నేడు ఇది ప్రతి ఒక్కరూ సీరియస్‌గా సమాలోచన చేయవలసిన అంశం. మనది ఒకనాడు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం.అది నేడు ప్రధాన మంత్రిత్వ ప్రజాస్వామ్యంగా మారింది. ప్రధాన మంత్రిత్వ ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ వ్యవస్థ అంతా ఒక్క వ్యక్తి చుట్టూ పరిభ్రమిస్తుంది. ఆ వ్యక్తే శక్తిగా మారి యావత్తు దేశాన్ని ఇష్టానుసారంగా శాసించే పరిస్థితులు రావటం పరిపాటి అయింది. ముఖ్యంగా గత పదేండ్ల నుంచి. అయితే, ఇది నేటి పరిణామం కాదు, స్వాతం త్ర్యం వచ్చినప్పటి నుంచి పురుడుపోసుకున్న సంప్రదాయం. ఇప్పుడు బాగా బలం పుంజుకున్నది. ఒకవిధంగా చెప్పాలంటే నెహ్రూ విశిష్టమైన నాయకత్వం వ్యవస్థలను ఎదగనీయకుండా చేసింది. ముఖ్యంగా మన రాజ్యాంగంలో పార్లమెంటుకు కల్పించిన విశిష్ట స్థానాన్ని మనం నిలబెట్టుకోలేకపోయాం. ఒక వ్యవస్థగా పార్లమెంటు మొదటినుంచీ ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మ అయింది. చట్టాలు చేయటంలో సభ్యులకు ఏం పాత్ర లేదు. ప్రభుత్వం ప్రతిపాదించే బిల్లులకు యస్/నో చెప్పి బల్లలు చరచటం తప్ప సభ్యులు బిల్లులను రూపొందించటం, అవి సభ ఆమోదం పొంది చట్టాలవటం మన వ్యవస్థలో లేదు. అయితే ప్రభుత్వ తీరును నిశితంగా గమనించుతూ, ప్రశ్నల రూపంలో ప్రభుత్వాన్ని జవాబుదారీ చెయ్యవలసిన బాధ్య త సభ్యులందరిదీ. ఈ బాధ్యత పార్టీలకతీతమైనది. కానీ, ప్రభుత్వ పనితీరును సునిశితంగా గమనించే పాత్రను సభ్యులు విస్మరించారు రాజకీయ కారణాలతో. రాజ్యాంగం నిర్దేశించిన పాత్రను ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రతినిధులు పోషించకుండా రాజకీయం నిర్వీర్యం చేసింది. ఈ రోజు ప్రశ్నించటం ప్రతిపక్షాలకే పరిమితమైంది. అయితే. ప్రభుత్వం ఏం చేసినా వ్యతిరేకించాలన్న ధోరణిలో ఉంటుంది ప్రతిపక్షం ఈ మధ్యకాలంలో. ప్రజలు ఓటు వేసిన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. ప్రజల విశ్వాసం పొందలేని పార్టీ ప్రతిపక్షమవుతుంది. ప్రజలు ఎన్నికల్లో గెలిపించిన పార్టీ పరిపాలన చేస్తుంది గనక పరిపాలనలో ఉన్న దోషాలను ఎత్తిచూపటం ప్రతిపక్షాల పని. పనికి అడ్డు తగలటం తప్పు. తప్పు పని చేస్తే దాన్ని ఎత్తిచూపాలి. అధికార పక్షం కూడా గమనించాల్సిన విషయం ఏమిటంటే ప్రజలు ప్రతిపక్షానికి కూడా ఓట్లు వేశారు కనుక ప్రతిపక్షం వాదన కూడా వినాలి. ప్రతిపక్షం కూడా ప్రజల మనోభావాలను ప్రతిబింబించేలా వ్యవహరించాలి గానీ, ప్రతిపక్షం కాబట్టి ప్రభుత్వంతో అన్నివేళలా విభేదించాలనుకోవటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. అది ప్రజల తీర్పును గౌరవించకపోవటమే అవుతుంది. పరిపాలన పార్టీలకతీతం. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థి నియోజకవర్గంలో ప్రజలందరికీ ప్రాతినిధ్యం వహించాలి. కానీ, నియోజకవర్గం కన్నా వర్గం ముఖ్యం అనుకునే రోజులివి. ఇది ఒక దురదృష్టకర పరిణామం. సభాధ్యక్షుడిగా పిలువబడే స్పీకర్ పదవిని కూడా రాజకీయం నిర్వీర్యం చేసింది. స్పీకర్‌కు పనిభారం తగ్గించటానికి రాజ్యాంగం డిప్యూటీ స్పీకర్ పదవిని కల్పించింది. అయితే, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారి లోక్‌సభలో అధికారపక్షానికి తగినంత బలం ఉన్నా డిప్యూటీ స్పీకర్ పదవిని భర్తీచేయకుండా ఐదేండ్లు ఖాళీగా ఉంచిన ఘనత నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వానిది. దీన్నిబట్టి మన ప్రధానమంత్రికి రాజ్యాంగం మీద ఎంత గౌరవం ఉన్నదో తెలుస్తుంది. మన రాజ్యాంగంలో గవర్నర్ పదవిలో ఉన్నవారు రాజకీయాలకతీతంగా వ్యవహరించాలి. రాష్ట్రాల్లో ప్రభుత్వాలు గానీ, శాసనసభలుగానీ రాజ్యాంగానికి లోబడి వ్యవహరించేలా చూడవలసిన బాధ్యత గవర్నర్‌ది. కానీ, క్రియాశీలక రాజకీయాల్లో ఉన్న నేతలను గవర్నర్లుగా నియమించటం వల్ల రాజభవనాలు రాజకీయ కలాపాలకు వేదికలు అయినవి. ఈ విధంగా గవర్నర్ పాత్ర పూర్తిగా రాజకీయమయమై రాజ్యాంగపరంగా నిర్వీర్యమైంది. ముఖ్యంగా కేంద్రంలో అధికారపక్షానికి ప్రతికూలంగా ఉండే రాజకీయపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో గవర్నర్లు చేసే రభస అంతా ఇంతా కాదు. కేరళ, తమిళనాడు, తెలంగాణ లాంటి రాష్ట్రాల్లో గవర్నర్లు రాజ్యాంగ పరిధిని దాటి వ్యవహరిస్తున్నారు. ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రభుత్వానికి అడ్డంకులు సృష్టిస్తున్నారు.మన వ్యవస్థలో ప్రధాన మంత్రిది అత్యంత కీలకమైన స్థానం. మన ప్రధాని రాజకీయనేతగా కాకుండా రాజనీతివేత్తగా జాతికి దిశ, దశ సూచించాలని ఆశిస్తుంది రాజ్యాంగం. మన ప్రధాని ఈ సువిశాలమైన భారత భూమిని పాలించే కేంద్ర ప్రభుత్వానికి నాయకుడు. భారతీయులందరిని ఏకతాటిమీద నడిపి ముఖ్యమైన అంశాల మీద ఏకాభిప్రాయాన్ని సాధించాల్సిన దార్శనికుడై ఉండాలి. అంత విశిష్టత గల స్థానం మన ప్రధానిది. గతంలో ప్రధానులు వారి వ్యక్తిత్వంతో ప్రజల మనసులో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు.


# పాక్ ఎన్నికల వేళ ఇమ్రాన్ ఖాన్ ఖైదు

పాక్-అమెరికా అధికారులు సమావేశమైన నెల రోజుల తరువాత ఖాన్ ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు, పదవి నుంచి తప్పించారు. అప్పటి నుంచి కొద్ది రోజుల్లోనే పాక్ విదేశాంగ వైఖరి మారిపోయింది. ఉక్రెయిన్ వివాదంలో అమెరికా, ఐరోపా పక్షాన చేరింది. అంతే కాదు, ఉక్రెయిన్‌కు అవసరమైన ఆయుధాలు, మందుగుండును తయారు చేసి పంపుతున్నది. ఆగస్టు మూడవ తేదీన వచ్చిన వార్తల ప్రకారం అమెరికాతో పాకిస్తాన్ ఒక రక్షణ ఒప్పందాన్ని కూడా కుదుర్చుకుంది.ఆగస్టు పదవ తేదీన పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీని రద్దు చేస్తూ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సిఫార్సు చేశారు. దాన్ని ఆమోదించిన అధ్యక్షుడు అరీఫ్ అల్వీ పద్నాల్గవ తేదీన తాత్కాలిక ప్రధానిగా అన్వార్ ఉల్ హక్ కాకర్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. పాక్ రాజ్యాంగం ప్రకారం అసెంబ్లీ రద్దు తరువాత ఏర్పడే తాత్కాలిక ప్రభుత్వ ఆధ్వర్యంలో మూడు నెలల్లోగా ఎన్నికలు జరగాలి, ఆ మేరకు నవంబరు ఎనిమిదవ తేదీ లోపు ఎన్నికలు జరిపి కొత్త సభ, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. గత ఏడాది అవిశ్వాస తీర్మానంతో ప్రధాని పదవి కోల్పోయిన ఇమ్రాన్ ఖాన్ మీద అవినీతి కేసు మోపి మూడేళ్ల జైలు శిక్ష విధించి ఆగస్టు ఐదవ తేదీన జైలుకు పంపారు. ఐదు సంవత్సరాల పాటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హుడిగా ఎన్నికల సంఘం ప్రకటించింది. వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ అధికారానికి వచ్చినా అది పాక్ మిలిటరీ కనుసన్నలలో నడవాలనేది గత 76 సంవత్సరాల అనుభవం వెల్లడించింది. ఇమ్రాన్ ఖాన్ పదవీచ్యుతి వెనుక అమెరికా హస్తం ఉన్నట్లు అమెరికాకు చెందిన ఇంటరెసెప్ట్ అనే మీడియా సంస్థ తనకు దొరికిన పాక్ అధికారిక పత్రాలను ప్రచురించింది. ఆ పత్రం వాస్తవమైనదే అని ఇమ్రాన్ ఖాన్ తరువాత పదవిలోకి వచ్చిన షెహబాజ్ షరీఫ్ అంగీకరించాడు. ఉక్రెయిన్ సంక్షోభంపై పాకిస్తాన్ తటస్థ వైఖరిని తీసుకోవటాన్ని రష్యా అనుకూల వైఖరిగా అమెరికా పరిగణించింది. ఉక్రెయిన్‌కు మద్దతుగా పాక్ నిలవాలని అంతకు ముందే ఐరోపా దేశాల రాయబారులు బహిరంగంగా పిలుపునిచ్చారు. గతేడాది మార్చి ఆరవ తేదీన అమెరికా-పాక్ అధికారుల సమావేశం జరిగింది. దానికి ఒక రోజు ముందే ఇమ్రాన్ ఖాన్ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ఐరోపా రాయబారుల మీద స్పందిస్తూ "మేము మీకేమైనా బానిసలమా? మా గురించి మీరేమనుకుంటున్నారు? వేం బానిసలమని, మీరేం కోరితే మేమది చేయాలని అనుకుంటున్నారా? మేము రష్యాకు స్నేహితులం, మేము అమెరికాకూ స్నేహితులమే, మేము చైనా, ఐరోపాకూ స్నేహితులవేం, మేము ఎవరి కూటమిలోనూ లేము'' అని స్పష్టం చేశాడు. ఈ మాటలు అమెరికా అహాన్ని దెబ్బతీశాయి. దశాబ్దాల తరబడి తమ కనుసన్నల్లో నడుస్తున్న పాకిస్తాన్ ఇలా మాట్లాడటమా అని రగిలిపోయింది. అప్పటికే అమెరికా రంగంలోకి దిగిన అంశం గురించి తెలుసుకున్న కారణంగానే ఇమ్రాన్‌ఖాన్ ఇలా బహిరంగంగా స్పందించారన్నది స్పష్టం. పాక్-అమెరికా అధికారులు సమావేశమైన నెల రోజుల తరువాత ఖాన్ ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు, పదవి నుంచి తప్పించారు. అప్పటి నుంచి కొద్ది రోజుల్లోనే పాక్ విదేశాంగ వైఖరి



మారిపోయింది. ఉక్రెయిన్ వివాదంలో అమెరికా, ఐరోపా పక్షాన చేరింది. అంతే కాదు, ఉక్రెయిన్‌కు అవసరమైన ఆయుధాలు, మందుగుండును తయారు చేసి పంపుతున్నది. ఆగస్టు మూడవ తేదీన వచ్చిన వార్తల ప్రకారం అమెరికాతో పాకిస్తాన్ ఒక రక్షణ ఒప్పందాన్ని కూడా కుదుర్చుకుంది. దాని ప్రకారం సంయుక్త మిలిటరీ విన్యాసాలు, శిక్షణ, మిలిటరీ పరికరాల సహకారం ఉంటుంది. గత ఏడాది ఏప్రిల్ పదిన ఇమ్రాన్ ఖాన్ పదవి కోల్పోయారు. అప్పటి వరకు 2018 నుంచి ఉన్న నిషేధాన్ని సడలించి అదే ఏడాది సెప్టెంబరు నెలలో 45 కోట్ల డాలర్లతో పాకిస్తాన్ వద్ద ఉన్న (అమెరికా గతంలో అమ్మిన) ఎఫ్-16 యుద్ధ విమానాలను నవీకరించేందుకు అమెరికా ఒప్పందం చేసుకుంది. దానికి ఉగ్రవాదం మీద పోరుకు సిద్ధంగా ఉండేందుకు అని సాకు చెప్పారు. నిజానికి ఉగ్రవాదుల మీద విమానాలతో దాడి చేసి నిర్మూలించిన చరిత్ర పాకిస్తాన్‌కు గానీ అమెరికాకు గానీ లేదు. ఇక పాక్ అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం గురించి చూస్తే ఇమ్రాన్ ఖాన్ మీద ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గితే అంతకు ముందు ఖాన్‌కు మద్దతు ఇచ్చిన వారందరినీ క్షమించి వేస్తామని అమెరికా అధికారి చెప్పినట్లు పాక్ రాయబారి పంపిన వర్తమానంలో ఉంది. అవిశ్వాస తీర్మాన సమయానికే పాక్ మిలిటరీతో అధికార పార్టీ వివాదంలో ఉంది. పాక్ రాయబారి అసాద్ మజీద్ ఖాన్‌తో జరిపిన సమావేశానికి దక్షిణ, మధ్య ఆసియా వ్యవహారాల అమెరికా సహాయ మంత్రి డోనాల్డ్ లు, మరో అధికారి వచ్చారు. ఆ సమావేశంలో డోనాల్డ్ లు మాటల సారం ఇలా ఉంది. ఉక్రెయిన్ అంశంలో పాక్ వైఖరి అమెరికా, ఐరోపాకు ఆందోళనకరంగా ఉంది. తటస్థం అని చెప్పుకోవచ్చుగాని అలా కనిపించటం లేదు. ప్రధాని మీద అవిశ్వాస తీర్మానం నెగ్గితే రష్యా పర్యటనను కేవలం ప్రధాని తీసుకున్న నిర్ణయంగా పరిగణించి మిగతా అందరినీ అమెరికా క్షమించి వేస్తుంది. లేకుంటే గట్టిగా వ్యవహరించాల్సి వస్తుంది. ఐరోపా దీన్ని ఎలా చూస్తుందో చెప్పలేము, నేననుకోవటం వారి స్పందన కూడా ఇలాగే ఉంటుంది. ఖాన్ గనుక అధికారంలో గనుక కొనసాగితే ఐరోపా, అమెరికా అతన్ని ఒంటరిపాటు చేస్తాయి. అమెరికా అధికారి మాట్లాడిన దాని మీద పాక్ రాయబారి స్పందన సారం ఇలా ఉంది. అమెరికా నేతల నుంచి ఎలాంటి స్పందన, సంప్రదింపులు లేవు. దీన్ని బట్టి మారు మాట్లాడకుండా మీకు అవసరమైన వాటన్నింటికీ పాకిస్తాన్ మద్దతు పలుకుతుందనే భావనలో మీరున్నట్లు, మమ్మల్ని ఖాతరు చేయటం లేదని మావారు అనుకున్నారు. ఉక్రెయిన్-రష్యా పోరు మన సంబంధాల మీద ప్రభావం చూపదు. దీని మీద లూ మాట్లాడుతూ మీరు అనుకుంటే అనుకున్నారు కొంత నష్టం జరిగినా అదేమీ పెద్దది కాదులే. ఖాన్‌ను సాగనంపిన తరువాత మన సంబంధాలు తిరిగి మామూలు స్థితికి చేరతాయి. ఇప్పటికే కొంత దెబ్బ తగిలింది. కొద్ది రోజుల్లో మీ దేశ రాజకీయ పరిస్థితి మారుతుందో లేదో చూద్దాం. మారితే ఈ సమస్య గురించి మాకు పెద్ద విబేధాలేమీ ఉండవు, లేదో దీని సంగతి తేల్చుకోవాల్సి ఉంటుంది, ఎలా అదుపులోకి తేవాలో నిర్ణయిస్తాం అన్నాడు. ఈ సమావేశం జరిగిన తరువాత మార్చి ఎనిమిదవ తేదీన అవిశ్వాస తీర్మానం పెట్టారు. నెల రోజుల తరువాత అమెరికా జోక్యం గురించి ఇమ్రాన్ ఖాన్ బహిరంగంగానే తన మద్దతుదారులతో సభలో చెప్పాడు. అయితే తమ జోక్యం అన్నది ఆరోపణ తప్ప వాస్తవం కాదని అమెరికా ఖండించింది. పాక్ రాయబారి పంపిన వర్తమానం గురించి అనధికారికంగా వెల్లడి కావటంతో పత్రికల్లో చర్చ మొదలైంది. ఇమ్రాన్ ఖాన్‌కు జనంలో ఆదరణ పెరిగింది, అమెరికా, ఐరోపా వ్యతిరేకత కనిపించింది. దాంతో మిలిటరీ రంగంలోకి దిగింది. అధికారిక రహస్యాలను వెల్లడించినా, ప్రచురించినా, మిలిటరీని విమర్శించిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, ఎలాంటి వారంట్లు లేకుండానే తనిఖీలు చేస్తామని, దీర్ఘకాల జైలు శిక్షలుంటాయని, రాజకీయ, పౌర అంశాల్లో మిలిటరీ అధికారులకు అపరిమిత అధికారాలను ఇస్తున్నట్లు హెచ్చరికలను జారీ చేసింది. ఇమ్రాన్ ఖాన్‌కు మద్దతుగా రాసినా, చివరికి అతని పేరును పదే పదే ప్రస్తావించినా సంగతి తేలుస్తామని మీడియా సంస్థలకు వర్తమానాలు పంపినట్లు వార్తలు వచ్చాయి. అంతేకాదు ఖాన్ మద్దతుదారుగా భావిస్తున్న ఒక ప్రముఖ జర్నలిస్టు అర్షాద్ షరీఫ్ ఈ ఆంక్షలతో దేశం విడిచి వెళ్లాడు. అక్టోబరు నెలలో నైరోబీలో అతన్ని కాల్చి చంపారు. ఎలా, ఎందుకు జరిగిందో ఇంతవరకు వెల్లడి కాలేదు. మరో జర్నలిస్టు ఇమ్రాన్ రియాజ్ ఖాన్‌ను మే నెలలో ఒక విమానాశ్రయంలో అరెస్టు చేశారు. అతని ఆచూకీ ఇంతవరకు వెల్లడి కాలేదు. గతేడాది నవంబరులో అసలు ఇమ్రాన్ ఖాన్ మీదనే జరిగిన హత్యాయత్నంలో ఒక మద్దతుదారు మరణించిన సంగతి తెలిసిందే. పాక్ రాయబారి వర్తమానంలో మన దేశం గురించి కూడా అమెరికా-పాక్ మధ్య జరిగిన సంభాషణల్లో కొన్ని అంశాలు చోటు చేసుకున్నాయి. పాక్ రాయబారి డోనాల్డ్ లూ తో దీని గురించి మాట్లాడిన అంశాలు ఇలా ఉన్నాయి. అమెరికా-భారత్ సంబంధాల గురించి సెనెట్ సబ్ కమిటీ సమావేశంలో మీరు మాట్లాడిన తీరు చూస్తే భారత్, పాకిస్తాన్ పట్ల భిన్న ప్రాతిపదికలను అనుసరిస్తున్నట్లు ఉంది. భద్రతా మండలి, ఐరాస సమావేశానికి భారత్ గైర్హాజరు గురించి ఈ వైఖరి స్పష్టంగా కనిపించింది. వారి పట్ల ఒక వైఖరి మా పట్ల మరో వైఖరి ఎందుకు? భారత్ కంటే మా నుంచి మీరు ఎక్కువ ఆశిస్తున్నట్లు, ఎక్కువ ఆందోళన చెందినట్లు కనిపిస్తోంది. దీని మీద డోనాల్డ్ స్పందిస్తూ చైనాలో ఏం జరుగుతోందనే దాన్ని బట్టి అమెరికా-భారత్ సంబంధాలు ఉంటాయి. దానితో పాటు మాస్కోతో భారత్‌కు సన్నిహిత బంధం ఉంది. ఉక్రెయిన్ నుంచి భారత విద్యార్థులు వెలుపలికి వచ్చిన తరువాత భారత వైఖరిలో మార్పు ఉంటుందని నేను అనుకుంటున్నాను అన్నాడు. మొత్తం మీద చూస్తే అమెరికా తన అవసరాల కోసం ఎంతకైనా తెగిస్తుందని, ఏ దేశ అంతర్గత వ్యవహారాల్లోనైనా జోక్యం చేసుకుంటుందని పాక్ పరిణామాలు వెల్లడిస్తున్నాయి. వాటి నుంచి మనం పాఠాలు నేర్చుకుంటామా?

# పేదలకు నష్టం పెద్దలకు లాభం



భారతదేశ ఆర్థికవ్యవస్థ ప్రపంచంలోనే అత్యధిక వేగవంతంగా వృద్ధి చెందుతుందని ప్రచారం జరుగుతోంది. కానీ వాస్తవంగా పేదల జీవన ప్రమాణాలు ఏ మాత్రం పెరగటంలేదు. శ్రామికుల ఆదాయం నిత్యావసర ధరలకు సరిపోవడం లేదు. చాలామంది కార్మికులు, రైతులు మరింత పేదలుగా మారారు. అదే సమయంలో పారిశ్రామికవర్గాల లాభాలు మాత్రం వేగంగా పెరుగుతున్నాయి. 2023 మార్చిలో లేబర్ బ్యూరో ప్రచురించిన డాటా ప్రకారం, వ్యవసాయ వృత్తుల్లో ఉన్న గ్రామీణ సాధారణ కార్మికుల వాస్తవ వేతనాలు గత ఐదేండ్లలో ఏడాదికి 0.5 శాతం మాత్రమే పెరిగాయి. వ్యవసాయేతర వృత్తుల్లోని కార్మికులకు, ఈ కాలంలో వాస్తవ వేతనాలు ఏడాదికి 0.7 శాతం తగ్గాయి. దీంతో కార్మికులు, రైతులు పేదలుగానే మిగిలిపోతున్నారు. వారిలో చాలామంది పేదలు పెరుగుతున్నారు. అదే సమయంలో ధనికులు ఇంకా ధనవంతులుగా ఎదిగారు. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో జాబితా చేయబడిన అన్ని కంపెనీల మొత్తం అమ్మకాలు 2018-19 కంటే 2022-23లో 42 శాతం ఎక్కువగా ఉండగా, వాటి నికరలాభం 189 శాతం పెరిగింది. కార్పొరేట్ పన్ను రేట్లలో, బడా పెట్టుబడిదారీ కంపెనీలకు బ్యాంకు రుణాలపై వడ్డీ రేట్లలో పదేపదే కోత విధించిన ఫలితం ఇది.పారిశ్రామికవేత్తల లాభాలు వేగంగా పెరుగుతున్నప్పటికీ, మన దేశంలోని అతి సంపన్న పెట్టుబడిదారులు ప్రజలకు అవసరమైన వస్తువులు, సేవలను ఉత్పత్తి చేసే రంగాల్లో పెద్దగా పెట్టుబడి పెట్టడం లేదు. దీనికి కారణం కార్మికులు, రైతుల కొనుగోలు సామర్థ్యం పడిపోవడమే. సబ్బు, డిటర్జెంట్, టూత్‌పేస్ట్ వంటి వినియోగ వస్తువుల అమ్మకాలు పడిపోవడం వారి పేదరికాన్ని ప్రతిబింబిస్తున్నది. గత నాలుగేండ్లలో ద్విచక్ర వాహనాల విక్రయాలు 25 శాతానికి పైగా పడిపోయాయి. ఒక వైపు, టాటా, బిర్లా, అంబానీ, అదానీ, ఇతర కార్పొరేట్ శక్తులు తమ సంపదను చాలా వేగంగా విస్తరించుకుంటున్నారు. మరోవైపు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు తగినట్టు కార్మికుల వేతనాలు పెరగటం లేదు. కొద్ది సంఖ్యలో ఉన్న అతి సంపన్న పెట్టుబడిదారులకు, కోట్లాది మంది కార్మికులు, రైతులకు మధ్య అంతరం పెరగడం పెట్టుబడిదారీ వ్యవస్థ ఫలితమే. ఇది కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారీ వర్గాల లాభాలను పెంచడానికి చేస్తున్న కుట్రపూరిత విధానాల ఫలితమే. కార్మికులు, కర్షకులు దేశానికి పాలకులుగా మారి, ప్రజల అవసరాలను తీర్చే దిశగా ఉత్పత్తి వ్యవస్థను పునరంకితం చేస్తేనే అందరికీ శ్రేయస్కరం.

## అరిగెల పూర్ణచంద్రరావు కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శ



చందర్లపాడు ఆగస్టు 16 ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని పొక్కునూరు గ్రామం నందు బుధవారం నాడు స్థానిక తెదేపా నేతలతో కలసి తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు అరిగెల పూర్ణ చంద్రరావుకి సతీ వినియోగం చెందడంతో,మాజీ శాస నసభ్యురాలు తంగిరాల సౌమ్యమార్తమ్మ పార్థివదే హాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లు అ ర్పిం చి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆభగవం తుని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులను పరామ ర్శిం చి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు

## పేరుపాలెంలో తెదేపా మహాశక్తి కార్యక్రమం



నరసాపురం, ఆగస్టు 16 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం నియోజకవర్గంలోని మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామంలో బుధవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి పార్టీ నాయకులు మహిళా కార్యకర్తలతో కలిసి పాల్గొని గ్రామంలోని ఇంటింటికి తిరిగి తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు మహానాడులో మహిళల కొరకు ప్రకటించిన మహాశక్తి పథకాన్ని ప్రజలకు వివరించారు. దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు నెలకు 15 వందల రూపాయలు, తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15 వేల రూపాయలు చొప్పున అందజేస్తామని మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మొగల్తూరు మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, సత్తినేని బాబ్జి, చల్లా సుబ్రహ్మణ్యం, గుత్తుల శేషారావు, సత్తినేని సర్వేశ్వరరావు, పాల రాంబాబు, పాల గోపాలకృష్ణ పలువురు పార్టీ నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నిబద్ధతకు నిలువుటద్దం చంద్రనాయుడు: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి:విదిపట్ల నిబద్ధతతో పనిచేయడం, కళాశాల అభివృద్ధికి నిరంతరం కష్టపడుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్ ఇస్తున్న ఉత్తమ ప్రిన్సిపల్ %జు%. చంద్రనాయుడు గారని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీ సెక్రటరీ ఒమ్మి రఘురామ్ అన్నారు. నిన్న 77 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా హెడ్ క్వార్టర్ కాకినాడ లో జిల్లా ఇంఛార్జి మంత్రి సిదిరి అప్పలరాజు గారు,జిల్లా కలెక్టర్ శ్రీమతి కృత్తికా శుక్లా గారి చేతుల మీదుగా జగ్గంపేట రూసా మోడల్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ %జు% చంద్రనాయుడు గారు జిల్లా ఉత్తమ ప్రిన్సిపాల్ గా అవార్డు అందుకోవడం జరిగింది...అవార్డు గ్రహీత చంద్రనాయుడు గారిని ఈ రోజు కళాశాలలో సన్మానించి సత్కరించి మెమోంటో అందించి శుభాకాంక్షలు తెలియజేసిన వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రపురం పార్టీ పరిశీలకులు డా,, ఒమ్మి రఘురామ్ ఆయనతో ఎంపీటీసీ గొల్లపల్లి శ్రీను,జగ్గంపేట మండల సేవాదళ్ కన్వీనర్ కిలపర్తి వీరబాబు, వై సి పి నాయకులు నీలపల్లి అప్పారావు, దత్తి శ్రీనివాస్,కట్టు రాజు తదితరులు.

## అను మై బేబీ హాస్పిటల్ ను సందర్శించిన శ్రీలంక మంత్రి సతాశివం వియలందేరన్



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి: స్త్రీ, శిశు సంరక్షణ, ప్రసూతి వైద్య సేవలు, నవజాత శిశు వైద్య సేవల్లో కోస్తాంధ్రలో అత్యుత్తమ ఆసుపత్రిగా పేరొందిన అను మై బేబీని శ్రీలంక ఆహార భద్రత, వాణిజ్య వ్యవహారాల శాఖ మంత్రి సతాశివం వియలందేరన్ ప్రశంసించారు. ఇటీవల నగరంలో పర్యటించిన మంత్రి, ఎనికేపాడులోని అను మై బేబీ హాస్పిటల్ ను సందర్శించారు. హాస్పిటల్ లోని వివిధ విభాగాలను పరిశీలించిన మంత్రి సతాశివం అను మై బేబీలో అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య సదుపాయాలను పరిశీలించి, అంతర్జాతీయ స్థాయి చికిత్సా విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ జి. రమేష్, శ్రీలంక మంత్రి సతాశివం వియలందేరన్ ను సాదరంగా ఆహ్వానించి అను మై బేబీలోని వివిధ విభాగాల గురించి తెలియజేశారు. ప్రసవానికి ముందు చికిత్సలతో పాటు, ప్రసవానంతరం అత్యాధునిక మాతా శిశు సంరక్షణ సేవలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ రమేష్ మంత్రికి వివరించారు. అను మై బేబీలోని అత్యున్నత వైద్య సదుపాయాలను పరిశీలించిన మంత్రి సతాశివం స్త్రీ, శిశు సంరక్షణ, ప్రసూతి, సంతాన సాఫల్య చికిత్సల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో సేవలందిస్తున్న అను మై బేబీ నిర్వాహకులను అభినందించారు. అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ జి. శ్రీదేవి, అను మై బేబీ వైద్యులు డాక్టర్ కె.వి. రవికుమార్, డాక్టర్ దుర్గానాగరాజు, డాక్టర్ బి. లలిత,డాక్టర్ మంజుశ్రీలను మంత్రి సతాశివం అభినందించారు.

## ఘనంగా టిడిపి విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షుడు మండపాక అప్పన్న దొర పుట్టినరోజు వేడుకలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా టిడిపి విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు,రిపోర్టర్ మండపాక అప్పన్నదొర పుట్టినరోజు వేడుకలు స్నేహితులు,టిడిపి నాయకులు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ హాజరై కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అప్పన్నదొర మిత్రుడు మురారి గ్రామ టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి రాజు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావతుల హక్కుల కోసం కాకినాడ,విజయవాడ వంటి నగరాల్లో తన వాణిని వినిపిస్తూ దివ్యాంగుల కోసం పోరాటం చేస్తున్న మండపాక అప్పన్న దొర తన అభిమాన నాయకుడు తన గురువు జ్యోతుల నెహ్రూ,కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు మీడియా ద్వారా,సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తూ దూసుకుపోతున్న అప్పన్నదొర మరెన్నో పుట్టినరోజు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమవరం మాజీ సర్పంచ్, నియోజవర్గ సమన్వయ కమిటీ సభ్యులు జంపన సీతారామచంద్ర వర్మ,కాకినాడ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బొదిరెడ్ల సుబ్బారావు (సుబ్బు),జగ్గంపేట మండలం తెలుగు యువత ఉపాధ్యక్షులు బొడ్డేటి సుమన్,టిడిపి యువనేత రాయి సాయి, నెహ్రూ పిఏలు ప్రసాద్,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీల్లో ఇంటివాతావరణాన్ని తలపించేలా బోధన జరగాలి

**సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు, ఐ.ఎ.ఎస్.,**



విజయవాడ: కేజీబీవీల్లో విద్యార్థినులకు ఇంటి వాతావరణాన్ని తలపించేలా విద్యాబోధన, సౌకర్యాలు కల్పించాలని సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు ఐ.ఎ.ఎస్., అన్నారు. విజయవాడలోని కేజీబీవీ ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు జరిగే 'ఇండక్షన్ ట్రైనింగ్– మాడ్యూల్ డెవలప్ మెంట్ వర్క్ షాపు' కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు ఐ.ఎ.ఎస్., మాట్లాడుతూ కేజీబీవీల్లో రెసిడెన్షియల్ విద్యా విధానంలో బోధన కొనసాగుతుందని, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు తమ బాధ్యతగా విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని అన్నారు. ఈ శిక్షణలో అన్ని సబ్జెక్టుల్లోని మెళుకువలు నేర్చుకుని, సంబంధిత పాఠ్యాంశాలకు టెక్నాలజీని జోడించి బోధించాలని, ఆధునిక బోధన పద్ధతులను అవలంభించాలని కోరారు. సైన్స్ ప్రయోగశాలలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా ఉపాధ్యాయులు తర్ఫీదు ఇవ్వాలని కోరారు. ప్రయోగాలు, ప్రాజెక్టులు నిర్వహణ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ఫ్యానెళ్లు సద్వినియోగపరచుకోవాలన్నారు.అనంతరం సమగ్ర శిక్ష ఏపీసీడీ డా. కె.వి.శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ బాలికా విద్యాభివృద్ధిలో భాగంగా ప్రారంభించిన కేజీబీవీల్లో ఆహ్లాదకర వాతావరణంతో పాటు, అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చుకోవాలన్నారు. కేజీబీవీ సెక్రటరీ డి.మధుసూదనరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని కేజీబీవీలు నూతనంగా నియమించుకున్న అధ్యాపకులకు అనుభవజ్ఞులైన సుశిక్షిత బృందాలతో శిక్షణను ఇప్పించి, సబ్జెక్టులతో పాటు వృత్తి విద్య, క్రీడా విద్య, ప్రత్యేక విద్య సంబంధించిన మాడ్యూళ్లను పాఠశాల, కళాశాల స్థాయిల్లో రూపొందిస్తామన్నారు. సీబీఎస్ఈ సిలబస్ అమలుపరుస్తున్నామని, దీనికి తగిన విద్యా పద్ధతులను, మెలుకువలను జోడించి సత్ఫలితాలను సాధించడానికి కృషి చేస్తున్నామన్నారు.

## నర్సుపై డాక్టర్, సిబ్బంది సామూహిక హత్యాచారం

పాట్నా, ఆగస్టు 16, :బీహార్‌లో దారుణం చోటుచేసుకుంది. ఓ నర్సుపై సామూహిక అత్యాచారం జరగడం ఆలస్యంగా వెలుగుచూసింది. తూర్పు చంపారణ్య జిల్లాలోని నర్సింగ్ హోమ్‌లో ఓ డాక్టర్, కంపౌండర్, అదే ఆసుపత్రిలోని ఉద్యోగం చేస్తున్నటువంటి ఇతర సిబ్బంది అక్కడ పనిచేస్తున్న నర్సుపై అత్యాచారం చేశారు. అంతేకాదు ఆ తర్వాత ఆమెను దారుణంగా హత్య చేశారు. సామాన్య ప్రజలకు నమ్మకస్థులైన వైద్యుడే ఇలాంటి దారుణలకి పాల్పడటం ఏంటని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు ఆ డాక్టర్ కనబడితే చాలు.. అతనిపై చర్యలు తీసుకునేందుకు స్థానికులు గాలింపు చర్యలు చేపట్టారు. చంపారణ్య జిల్లాలోని మోతీహరిలోని జానకీ సేవా సదన్ నర్సింగ్‌హోమ్‌లో ఈ ఘటన చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అదే ఆసుపత్రికి చెందిన అంబులెన్స్‌లో నర్సు మృతదేహం కనిపించడం వల్ల ఈ హత్య విషయం వెలుగులోకి వచ్చినట్లు పేర్కొన్నారు.ఇక వివరాల్లోకి వెళ్తే ఆగస్టు 8వ తేదిన ఆ నర్సు రోజువారిగానే ఆస్పత్రిలో పని చేయడానికి వెళ్లింది. కానీ ఎప్పుడు ఇంటికి వచ్చే సమయానికి ఆమె రాలేకపోయింది. తన కోసం చాలాసేపు ఎదురుచూశారు. అయినా కూడా ఆ నర్సు ఇంటికి రాలేదు. దీంతో ఆమె కుటుంబ సభ్యుల్లో ఆందోళన మొదలైంది. అదృశ్యం అయినటువంటి తమ కూతురు కోసం అనేక చోట్ల వెతికారు. కానీ ఎక్కడా కూడా ఆమె ఆచూకి దొరకలేదు. చివరికి నర్సింగ్ హోమ్‌కే వెళ్లారు. కానీ అక్కడ కూడా లోపల కనిపించలేదు. ఇక అంబులెన్స్‌లో చూడగా ఆమె మృతదేహం కనిపించింది. దీంతో ఒక్కసారిగా తన కుటుంబ సభ్యులు హడలిపోయారు. సమాచారం అందుకున్న వైద్యులు అక్కడికి వచ్చారు. ఇక ఆమె శవానికి పోస్టుమార్టం చేశారు. ఆ రిపోర్టులో నర్సు మీద సామూహిక అత్యాచారం చేసి హత్య చేసినట్లు తేలింది. దీంతో ఆమె కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడు కాంపౌండర్‌ను అదుపులోకి తీసుకున్నారు. డాక్టర్‌తో పాటు మరో ముగ్గురు నిందితుల కోసం గాలిస్తున్నారు.ప్రస్తుతం ఆ నర్సు పనిచేసినటువంటి నర్సింగ్ హోమ్‌ను సీజ్ చేశారు. వైద్యుడు జయప్రకాశ్‌తో పాటు మరో ఐదుగురిపై బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. వాస్తవానికి వైద్యులు, ఇతర సిబ్బంది వేధింపుల వల్ల ఆ నర్సు గత కొన్ని రోజులుగా విసిగిపోయినట్లు తెలిసింది. ఇందుకోసం కొంతకాలం పాటు ఆమె ముందుగానే పనికి వెళ్లడం మానేసింది. కానీ ఇలాంటివి మరోసారి జరగకుండా చూస్తానని డాక్టర్‌తో పాటు అక్కడ పనిచేసే సిబ్బంది ఆమెకు క్షమాపణలు చెప్పినట్లు పోలీసుల విచారణలో తెలిసింది. ఆ తర్వాత ఆమె ఉద్యోగం చేయడానికి వెళ్లిందని పేర్కొన్నారు. ఇంతలోనే ఈ దారుణం చేసుకున్నట్లు వివరించారు. మరోవైపు ఇలాంటి దారుణానికి పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలంటూ స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.


## తహసీల్దార్ ప్రభాకరరావుకు ప్రశంసల వెల్లువ

**జగనన్న సురక్షలో రాష్ట్రంలోనే చీరాల ఫస్ట్**



చీరాల, ఆగష్టు 16, ప్రజాపాలన : జగనన్న సురక్ష కార్యక్రమంలో, అత్యధిక సర్వీసులు చేసిన మండలంగా, చీరాలమండలం, రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో నిలవటం, అధికారుల నిబద్ధతకు నిదర్శనమని, తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావును, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రశంసించారు.మంత్రి కొట్టు సత్యన్నారాయణ చేతుల మీదుగా, అతిరధ మహారధ ప్రజాప్రతినిధులు,ఉన్నతాధికారుల సమక్షంలో, తహసీల్దార్ ప్రభాకరరావుకు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో, రాష్ట్రంలో చీరాల మొదటి స్థానంలో నిలవడం ఎంతో ఆనందంగా ఉందని, తహసీల్దార్ జె.ప్రభాకరరావు హర్షం వ్యక్తం చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో, బాపట్ల జిల్లా, చీరాల మండలం రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడం, తహసీల్దార్ ప్రభాకరరావుకు ప్రత్యేక అవార్డు, ప్రశంసాపత్రం రావటం పట్ల, ఆయా రంగాల ప్రముఖులు, అధికారుల నుండి, ప్రశంసలు వెల్లువెత్తాయి. రెవెన్యూ, సచివాలయ అధికారులను సమన్వయ పరిచి, మెరుగైన సర్వీసులు అందించేలా, వారిని చైతన్య పరిచి, ప్రోత్సహించిన తహసీల్దార్ను ఉన్నతాధికారులు అభినందించారు. చీరాల రెవిన్యూ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తహసిల్దార్ ప్రభాకర్‌రావు కు, పుష్పగుచ్ఛాలు అందజేసి, అభినందించారు. రికార్డ్ సాధించేలా చక్కగా పని చేసిన వాలంటీ ర్లను, సచివాలయ సిబ్బందిని, తహసీల్దార్ జె.ప్రభాకరరావు అభినందించారు. సహకారాన్ని అందించిన ప్రతి ఒక్కరికి, తహసీల్దార్ పేరు పేరు నా ధన్యవాదాలు తెలియజేశారు.

# వాలంటీర్లకు రక్షణగా వైసీపీ అడుగులు




నెల్లూరు, ఆగస్టు 16, :వాలంటీర్ల వ్యవహారంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫుల్ అలర్ట్‌గా వ్యవహరిస్తోంది. వచ్చే ఎన్నికల్లో వాలంటీర్ల పాత్ర కీలకం కానున్న వేళ పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది..వాలంటీర్ల వ్యవహారంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తోంది. అధికారుల కన్నా ముందు వాలంటీర్లకే అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ప్రభుత్వంలోని పెద్దలు, పార్టీలోని పెద్దలతో సహా వాలంటీర్లపై శ్రద్ధ పెడుతున్నారు. వారిపై వచ్చే విమర్శలకు ఎప్పటికప్పుడు చెక్ పెట్టటంతోపాటు, వాటిని తిప్పికొట్టేందుకు పకడ్బందీగా వ్యవహరిస్తున్నారు. దీనిపై పార్టీ క్యాడర్‌కు కూడా ఆదేశాలు ఇస్తున్నారు. వాలంటీర్లకు అండగా నిలబడేందుకు పార్టీ నుంచి సంకేతాలు అందుతున్నాయి.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ వాలంటీర్లపైనే అంటూ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వాలంటీర్లతో ఎన్నికల విధులు నిర్వహించకూడదని ఇప్పటికే ఎన్నికల సంఘం నుంచి ప్రత్యేకంగా ఆదేశాలు వచ్చాయి. అయితే వాటిని క్షేత్ర స్థాయిలో పట్టించుకోవటం లేదని విమర్శలు ఉన్నాయి. వాలంటీర్లతోనే ఓటర్ల జాబితా సవరణలు చేయిస్తున్నారని ఆరోపణలు వస్తున్నా లెక్క చేయటం లేదు. ఎన్నికల సమయానికి రాష్ట్రంలో ఉన్న వాలంటీర్లతో రాజీనామా చేయించి, వారిని పార్టీకి అవసరమైన మార్గాల్లో వినియోగించుకునేందుకు ప్లాన్ జరుగుతుందని చర్చ జరుగుతుంది.ఎన్నికల సమయం నాటికి పోలింగ్ బూత్‌ల వారీగా, వాలంటీర్ల ద్వారానే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కీలకంగా చక్రం తిప్పే అవకాశాలు కనిపిస్తున్నాయని టాక్. ప్రతి ఇంటికి వాలంటీర్ కీలకం అవుతున్న వేళ పోలింగ్ బూత్‌లో వారినే నియమించాలని చూస్తున్నారు. వారితో ప్రజలకు ఉన్న పరిచయాలను అక్కడ పనికి వస్తుందని పార్టీ విజయంపై అది ప్రభావం చూపుతుందని అంటున్నారు. ఎన్నికల నాటికి వాలంటీర్లు రాజీనామా చేసి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనబోతున్నారట. వారికి పెద్ద ఎత్తున లబ్ధి చేకూర్చే కార్యక్రమాలపై కూడా ఫోకస్ పెడుతున్నారు. వాలంటీర్లు రాజీనామా చేసిన తరువాత వారికి పార్టీ తరఫున నెలకు 12వేల రూపాయలు జీతాన్ని ఫిక్స్ చేయించాలని భావిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఎన్నికల తరువాత మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, వాలంటీర్లకు ఫుల్ పవర్స్ ఇవ్వబోతున్నారని టాక్. అన్ని విధాలుగా అండగా ఉంటామనే భరోసా కూడా కల్పించేలా చేస్తున్నారు. అన్ని అనుకున్నట్లు జరిగితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ టార్గెట్ పెట్టుకున్నట్లుగా 175 నియోజకవర్గాల్లో అత్యధిక సీట్లను గెల్చుకోవటం ఖాయమంటున్నారు. ఇందులో వాలంటీర్ సేవలు కీలకం కాబోతున్నట్లు సంకేతాలు పంపుతున్నారు.

దీంతో వాలంటీర్లకు ఇకపై మరింత డిమాండ్ ఏర్పడే అవకాశాలు లేకపోలేదని పార్టీ వర్గాలు అంటున్నాయి.

## నరేంద్ర కుటుంబానికి న్యాయం చేయాలని మంత్రికి వినతిపత్రం ఇచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు





శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ గా"శ్రీ" "బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి" గారి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి మండలం పెంకులపాడు గ్రామంకు చెందిన %జ%. నరేంద్ర అను అతను శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం నందు పారిశుధ్య విభాగం నందు మిషన్ ఆపరేటర్ గా 5 సంవత్సరాలుగా కాంట్రాక్టర్ కింద పని చేస్తున్నాడు. 14వ తేదీ అనగా సోమవారం సాయంత్రం దేవస్థానంలో కాలభైరవ స్వామి విగ్రహం దగ్గర గుడి శుభ్రం చేయుచు విద్యుత్ షాక్ తో చనిపోయాడు భార్య ఇద్దరు కుమారులు కలరు .కావున ఇతని కుటుంబంలో భార్యకు దేవస్థానం తరపున పర్మెనట్ ఉద్యోగం మరియు ఆర్ధిక సాయంగా 50లక్షలు ఎక్స్ గ్రేషియో చెల్లించవలనని మరియు భద్రత చర్యలు లోపం తోనే ఇలాంటి ఘటన జరిగింది.కావున భవిష్యత్తులో ఇలాంటి ఘటన జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ తరుపున దేవాదాయ శాఖ మంత్రికి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు విజయ కుమార్,తెలుగుదేశం పట్టణ ప్రధాన కార్యదర్శి ,కాసరం రమేష్,మిన్నల్ రవి,ఉమేష్, ప్రసాద నాయుడు, డి వి నారాయణ, ఖాదర్ బాషా,సుబ్బయ్య, పోలురు శ్రీనివాసులు రెడ్డి, ప్రకాష్ నాయుడు, సుమతి,బుజ్జి, షాకీర్ ఆలి, %మీ%.రెడ్డి, కన్నవరం హరిబాబు,భాస్కర్ గౌడ్, వజ్రం కిషోర్, మునిరజా యాదవ్,కరీం,వెూహన్ గౌడ్, కిట్టు, రవీంద్ర నాయుడు,పురుషోత్తం నాయుడు, ఆర్ముగం, ధార పాండు, లక్ష్మణ్,హేమంత, పసల రామకృష్ణ,జహీర్ మరియు తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా చిరు జన్మదిన వారోత్సవాలు ప్రారంభం



నరసాపురం, ఆగస్టు 16 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రముఖ సినీనటుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల ప్రారంభం సందర్భంగా బుధవారం నరసాపురం మండలం చిట్టవరం గ్రామంలో అంజనాపుత్ర చిరంజీవి యువసేన ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ హైస్కూల్ మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల కోశాధికారి కొండేటి త్రినాధస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని కేకు కట్ చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టటం అభినందనీయమని అన్నారు. జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు కోపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆగస్టు 16 నుండి 22 వరకు గ్రామంలో విద్యార్థులకు ప్రోత్సాహకాలు, ఆటలు పోటీలు, ఉచిత వైద్యశిబిరం, రక్తదాన శిబిరం, మొక్కలు నాటడం, కంచాలు, గ్లాసుల పంపిణీ, ప్రత్యేక పూజలు, మిఠాయిలు పంపిణీ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువసేన అధ్యక్షుడు చల్లా హేమ నాగ రఘురామ్, కొప్పిరెడ్డి గంగాధర్, పోలిశెట్టి సత్తిబాబు, గ్రంధి శ్రీనివాస్, పైడికొండల కృష్ణ, కర్రా శ్రీనివాస్, జడ్డు సత్తిబాబు, చెన్నంశెట్టి నాగు, గుగ్గిలపు శివరామకృష్ణ, పోలిశెట్టి సాంబ, పోలిశెట్టి బాబీ, కొప్పిరెడ్డి హరి తదితరులు పాల్గొన్నారు.

## బాలినేని ఆగ్రహం ఎందుకో...?

ఒంగోలు, ఆగస్టు 16, :బ్రో' సినిమా విడుదల తర్వాత ఎందుకో పోకిరి సినిమాలో 'గిల్లితే గిల్లిచ్చుకోవాలి'.. అనే డైలాగ్ ఏపీ రాజకీయాల్లో బాగా పాపులర్ అయింది. తనను దొంగచాటుగా గిల్లాలని మంత్రి అంబటి, గిల్లితే ఎవరూ గిల్లిచ్చుకోరు, తిరిగి గిల్లుతారంటూ మాజీ మంత్రి పేర్ని నాని సెటైర్లు పేల్చారు. ఇప్పుడు వైసీపీకే చెందిన మరో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులరెడ్డి కూడా పరోక్షంగా అదే డైలాగ్ కొట్టారు. ఇంతకుముందు తనపై కొందరు కుట్రలు చేశారు, తనపై తప్పుడు ప్రచారం చేశారంటూ.. వైవీ సుబ్బారెడ్డిని టార్గెట్ చేసిన బాలినేని, మరోసారి స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన టాపిక్ తెరపైకి తెచ్చారు. ఒంగోలు ఎంపీ, ఎమ్మెల్యే సీట్లలో పోటీని ప్రస్తావించారు. "2024 ఎన్నికల్లో ఒంగోలు అసెంబ్లీ స్థానం నుంచి నేనే పోటీ చేస్తాను. అలాగే ఒంగోలు ఎంపీగా మాగుంట శ్రీనివాసులురెడ్డి పోటీ చేస్తారు. కొంత మంది రకరకాలుగా మాట్లాడుతున్నారు. వారిని, వారి మాటల్ని నమ్మొద్దు" అని స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బాలినేని అన్నారు. బాలినేని వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. తన గురించి తాను చెప్పుకుంటే పర్లేదు. మధ్యలో ఒంగోలు పార్లమెంట్ స్థానం నుంచి మాగుంట శ్రీనివాసులరెడ్డి పోటీ చేస్తారని చెప్పడమే ఇక్కడ బాలినేని ఇచ్చిన ట్విస్ట్. ఇటీవలే వైవీ సుబ్బారెడ్డిని టీటీడీ చైర్మన్ గా తప్పించారు. ఆయన ఢిల్లీలో బిజీ అవుతారని అన్నారంతా. అంటే వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైవీ ఒంగోలు పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసే అవకాశముంది. దీంతో ముందుగానే బాలినేని ట్విస్ట్ ఇచ్చారు. వాస్తవానికి ఇటీవల మద్యం కుంభకోణంలో మాగుంట శ్రీనివాసులరెడ్డి తనయుడు అరెస్ట్ కావడంతో ఆయన పార్టీపై అలిగారని సమాచారం. వచ్చే దఫా ఆయన టీడీపీ టికెట్ పై పోటీ చేస్తారనే ప్రచారం కూడా ఉంది. ఇప్పుడు టీటీడీ బాధ్యతలనుంచి వైవీని తప్పించడంతో ఆయన్ను ఒంగోలు తీసుకొస్తారని కూడా ప్రచారం జరుగుతోంది. అయితే ఇది ఇష్టంలేని బాలినేని ముందుగానే ఓ మాటవేసి ఉంచారు. ఒంగోలు పార్లమెంట్ స్థానం మాగుంట ఫ్యామిలీదేనన్నారు.

## బాపట్ల మున్సిపల్ కమిషనర్ కు మరియు రెడ్ క్రాస్ సొసైటీ వారికి ధన్యవాదాలు: ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు



బాపట్ల జిల్లా ప్రజపాలన 16:బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా గారి ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా ముఖ్య పట్టణం బాపట్ల లో నా భూమి నా దేశం కార్యక్రమంలో భాగంగా బాపట్ల మున్సిపల్ కమిషనర్ భాను ప్రకాష్ గారి ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో స్వాతంత్ర్య సమర యోధుల ను మరియు అమర వీరుల ను స్మరించుకోని బాపట్ల పట్టణం లోని వీర మాత లను, వీర మహిళ లను, సీనియర్ మాజీ సైనికులను మరియు కార్గిల్ యుద్ధ జవాన్ లను మొత్తం 27 మందిని దుశ్శాలువాలతోను, పుష్పగుచ్ఛాలు తో ను మరియు మోమెంటో లతోను సన్మానించటం సంతోష దాయకమని, ముఖ్యంగా విద్యార్థులు యువకులు దేశభక్తి ని అలవాటు చేసుకొని ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య సమర యోధుల ను అమర వీరుల ను స్మరించుకోని, వారి త్యాగాలను, బలిదానాలను వృదా కానీయకుండా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. బాపట్ల మున్సిపల్ కమిషనర్ భాను ప్రకాష్ నా భూమి నా దేశం కార్యక్రమ శిలాఫలకాన్ని ఆవిష్కరించి, ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు మరియు సూర్యలంక ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్ వింగ్ కమాండర్ సయ్యద్ లతో కలిసి రైల్వే స్టేషన్ వర్ధ గల చంద్ర కళా పార్క్ లో మొక్కలు నాటారు. బాపట్ల జిల్లా మాజీ సైనికులను, వీర మాతలను మరియు వీర మహిళ లను గౌరవించినందుకు మున్సిపల్ కమిషనర్ భాను ప్రకాష్, బాపట్ల జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ నారాయణ భట్టు మరియు జిట్టా సంస్థల అధినేత జిట్టా శ్రీనివాసరావు లకు ఎంపీటీసీ తాండ్ర మాజీ సైనికుల అందరి తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియ జేశారు. భారత మాతకు జేజేలు పలికి జాతీయ గీతమైన జనగణమణ తో కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా చైర్మన్ నారాయణ భట్టు, జీట్టా శ్రీనివాసరావు, డి ఈ శ్రీనివాసరావు సహా పలు శాఖల అధికారులు మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు బాపట్ల జిల్లా మాజీ సైనికులు ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలకు గ్రంథాలయ పుస్తకాల పంపిణీ



పల్నాడు జిల్లా. నరసరావుపేట .ఆగస్టు 16 (ప్రజాపాలన ప్రతినిధి.): 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్నీ పురస్కరించుకుని ఈ రోజు నరసరావుపేట పట్టణంలోని స్టేషన్ రోడ్డు నందు ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలకు ఉచితంగా గ్రంథాలయ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అదేవిధంగా ఈయం స్వామి మాస్టర్ గారి అనుభవాన్ని విద్యార్థులతో సరదాగా కాసేపు పంచుకున్నారు. ఈ సందర్భంగా డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మన ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలలో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులు సరయిన చదువులు నేర్చుకోవాలని, అందుకు అవసరమైన లైబ్రరీ పుస్తకాలను అందచేయాలనే ఆశయంతో పుస్తకమిత్ర వారు ఈ పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో కథల పుస్తకాలు జీవిత చరిత్రలు, సైన్స్ సాహిత్యం, మరెన్నో వివిధ రకాల పుస్తకాలు ఈ పాఠశాల లైబ్రరీ కోసం కానుకగా అందించడం జరిగింది ఈ పుస్తకాల దాతలు లి"ఎన్ఆర్ఐవిఏ పుస్తకమిత్ర"లి జిల్లాలో పలు పాఠశాలలో ఉచిత గ్రంథాలయం పుస్తకాల పంపిణీ చేసిన పండరి శ్రీనివాసరావు గారికి అభినందనలు. ఈ పుస్తకాల విలువ సుమారు 40 వేల రూపాయలు ఖరీదైన గ్రంథాలయం పుస్తకాల ఈ పాఠశాలకు గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతులు మీదుగా పంపిణీ చూశారు. అనంతరం గతంలో చేసిన ఉపాధ్యాయులకు సన్మానంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ కుమారి గారు మరియు ఉపాధ్యాయులు, మున్సిపల్ కమిషనర్ గారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, వివిధ శాఖల కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డు ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ప్రభుత్వంలో రైతులకు అన్యాయం జరగదు

**ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను**



జగ్గయ్యపేట ఆగస్టు 16 ప్రజా పాలన ప్రతినిధిముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతు రాజ్యంలో రై తులకు ఏనాడు అన్యాయం జరగదని వారి సంక్షేమం కొరకు దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతన్నల కోసం అనేకమైన పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను చే పట్టామని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉ దయభాను అన్నారుఈ మేరకు ఆయన బుధవారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు.ఇటీవల కురిసిన అధిక వర్షాల వలన పోలంపల్లి మున్నేరు వద్ద,తువ్వ కాలువ వద్ద సుమారు 38 గండ్లు పడ్డాయి అని దీనికి సంబంధించి రైతులు ఎవ్వరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని ఇప్పటికే జిల్లా కలెక్టర్,ఇరిగేషన్ అ ధికారులకు యుద్ధ ప్రాతిపాదికన మరమ్మతులు చేప ట్టాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.ము ఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి కూడా తీసుకు వ చ్చామని తెలిపారు.గండ్లు పూడుస్తున్న పనులు గత మూడు రోజుల నుంచే మొదలయ్యాయని జగ్గయ్య పేట,నందిగామ నియోజకవర్గ మునేటి ఆయకట్టు ప రిధిలో ఉన్న 26 వేల ఎకరాల రైతులు నిరభ్యంత రం గా వరినాట్లు వేసుకోవచ్చు అని పంట చేతికి వచ్చేం తవరకు సాగునీరు పుష్కలంగా అందించడం జరుగు తుందని ఎమ్మెల్యేగా నేను రైతులకు స్పష్టమైన హామీ ఇస్తున్నానని అన్నారు.

## కార్మికుల సంక్షేమ నిధి 669 కోట్లు ఎక్కడ ..?శ్రీరాం రాజ గోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట ఆగస్టు 16 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణం ఏడో వార్డు ఆర్టీసీ కాలనీలో భవిష్యత్తుకు గ్యా రంటీ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీరాం% రాజగోపాల్ తాతయ్య పాల్గొనిమాట్లాడుతూ భవన కార్మికుల ఎదుర్కొంటున్న కష్టాల గురించి కా ర్మికుల నాయకుడు తాతయ్య దృష్టికి తీసుకొని వ చ్చారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భవన కా ర్మికులు ఇసుక కొరత వల్ల పనులు లేక చాలా ఇబ్బం దులు పడ్డారని, అదేవిధంగా భవన కార్మికుల సంక్షేమ నిధి నుండి 669 కోట్లు జగన్మోహన్ రెడ్డి దారి మళ్లిం చడం జరిగిందని కార్మికుల సంక్షేమ నిధి అనేది కార్మి కుల యొక్క బిడ్డల చదువులకి, కార్మికుల పిల్లల పెళ్లి ళ్లకు మరియు జీవిత బీమా కి ఎవరైనా యాక్సిడెంట్ గాయాల పాలైన వారి కుటుంబాలకు , ఎవరైనా చని పోతే వారి మట్టి ఖర్చులకు ఉపయోగించడం జరుగు తుందని, అటువంటి ధనాన్ని జగన్మోహన్ రెడ్డి ఎటు వైపు మళ్లించారు అర్థంకాని పరిస్థితిలో రాష్ట్ర ప్రభు త్వం ఉందని రానున్నది తెలుగుదేశం ప్రభుత్వంనే వచ్చిన తర్వాత భవన కార్మికుల కష్టాలను తీర్చి వా రికి సంక్షేమానికి డోకా లేకుండా తెలుగుదేశం ప్రభు త్వం చేస్తుందని తాతయ్య గారు హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, యామర్తి బోస్ యాదవ్, షేక్ సత్తార్, వినయ్, గౌతం, గోపి, గౌస్ తదితరులు పాల్గొన్నారు

## హలో లోకేష్ కి భారీగా తరలివెళ్లిన తెలుగు తమ్ము ళ్లు మాజీఎమ్మెల్యే శ్రీ శ్రీరాం తాతయ్య



జగ్గయ్యపేట ఆగస్టు 16 ప్రజా పాలన ప్రతినిధి:యు వగళం పాదయాత్ర సందర్భంగా మంగళగిరి నియో జకవర్గ ఎర్రబాలెంలో నిర్వహిస్తున్న హలో లోకేష్ కా ర్యక్రమంలో నియోజకవర్గము నుండి పెద్ద సంఖ్యలో యువత వెళ్లారని టిడిపి జాతీయ కోశాధికారి,మాజీ శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తె లిపారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి తె లుగు యువత, టీఎన్.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో విద్యా ర్థిని విద్యార్థులు పెద్ద ఎత్తన ఈ కార్యక్రమానికి నియో జకవర్గము నుండి భారీ ఎత్తున విద్యార్థులు వెళ్ళే కా న్వాయ్ ను తాతయ్య ప్రారంభించారు.ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు ఎ నీకే గోపి,నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్ర తినిధికారుపాటి. వినోద్(పండు), వడ్లమూడి. రాంబాబు, యూత్, గంజినబోయిన శ్రీను, పాము.మహేష్,తెదేపా నాయకులు మరెపల్లి.శౌరి, క్లస్టర్ ఇంచార్జిలు చా వా నాగేశ్వరరావు,అయిలపోగు వెంకటేశ్వర్లు ముస్లిం నాయకులు షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ పురస్కారాలు అందుకున్న సిఐ హనీ ష్, ఎస్సైను సత్కరించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు ఎమ్మెల్సీ అరుణ్ కుమార్



నందిగామ ఆగస్టు 16 ప్రజాపాలన ప్రతినిధి:స్వాతం త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచి విజయవాడలోని పరేడ్ గ్రౌండ్ లో జి ల్లా కలెక్టర్ ఢిల్లీ రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రా లు, రివార్డులు అందుకున్న స్థానిక సిఐ హనీష్ ఎస్సై సుబ్రహ్మణ్యం లను శాసనసభ్యులు డాక్టర్ మొండి తో క జగన్ మోహన్ రావు , శాసనమండలి సభ్యులు డా క్టర్ మొండితోక అరుణ్ కుమార్ శాలువాతో సత్క రించి, అభినందనలు తెలిపారుఈ కార్యక్రమంలో స్థా నిక ప్రజాప్రతినిధులు, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ స భ్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొ న్నారు

## 15వ రోజు కొనసాగిన రాజన్న ఉచిత భోజనం



జగ్గయ్యపేట ఆగస్టు 16 ప్రజా పాలన ప్రతినిధి:దివం గత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయా ల స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, నియో జకవర్గ శాసనసభ్యులు సామినేని ఉదయభాను ని యోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నిరంతరం జరిగే విధంగా ఏర్పాటు చేసిన రా జన్న ఉచిత భోజన కార్యక్రమం బుధవారం 15వ రో జు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సామినేని విమలభాను వివాహ మహెూత్సవం సందర్భంగా సా మినేని విమలభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేకం గా విందు భోజనం ఏర్పాటు చేశారు.నియోజకవర్గం నుండి పలు పనుల నిమిత్తం పట్టణానికి వచ్చిన వి ద్యార్థులు,ఉద్యోగులు,వ్యాపారస్తులు,వివిధ వృత్తుల కు చెందినవారు పట్టణానికి చెందిన నిరుపేదలు,అ నాథ వృద్ధులు,నిరాశ్రయులు 850 మందికి ఈరోజు రాజన్న ఉచిత భోజనం చేశారు

## ఎస్.బి.ఐ. ఆద్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం



నరసాపురం, ఆగస్టు 16 (ప్రజాపాలన ప్రతినిధి) :ఆజాదీకా అమృత మహెూత్సవ్ కార్యక్రమంలో భాగంగా చివరిరోజు బుధవారం స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా, నరసాపురం బ్రాంచ్ చీఫ్ మేనేజర్ చినిమిల్లి రాము, బ్యాంకు సిబ్బంది పాల్గొని స్థానిక వై.ఎన్ కళాశాల యాజమాన్యానికి 50 మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా వై.ఎన్ కళాశాల, స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా సిబ్బంది కలసి కళాశాల ఆవరణలో మొక్కలను నాటారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ చినిమిల్లి రాము మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ.పి.వి. అప్పారావు, కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ సిహెచ్. కనకారావు, బెజవాడ వెంకటరత్నం, హెచ్.ఆర్.డి. డైరెక్టర్ సిహెచ్. శ్రీనివాస్, హిస్టరీ డిపార్టుమెంటు హెడ్ సోమశేఖర్, కళాశాల సిబ్బంది, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది పాల్గొన్నారు.




# "దేవర" సాలిడ్ అప్డేట్ కి టీం ఫిక్స్!




యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం "దేవర" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం గ్రాండ్ యాక్షన్ ఎపిసోడ్స్ భారీ తారాగణం నడుమ తెరకెక్కుతూ ఉండగా గత కొన్ని రోజులు నుంచి అయితే ఈ సినిమా నుంచి మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ వస్తుంది అని టాక్ ఉంది. మరి ఈరోజు ఆగస్ట్ 16 ఈ చిత్రంలో నటిస్తున్న బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్ బర్త్ డే కానుకగా ఓ సాలిడ్ అప్డేట్ ని అందించే ఛాన్స్ ఉందని బజ్ వచ్చింది. మరి దీనిపై అయితే ఇప్పుడు మేకర్స్ అఫీషియల్ అప్డేట్ ని లేటెస్ట్ గా అందించారు. మరి ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకి సైఫ్ అప్డేట్ రివీల్ చేస్తున్నట్టుగా ఇప్పుడు ఫిక్స్ చేశారు. మరి ఈ అప్డేట్ ఏంటో చూడాలి. ఇక ఈ చిత్రానికి అనిరుద్ సంగీతం అందిస్తుండగా ఎన్టీఆర్ ఆర్ట్స్ సహా యువసుధ ఆర్ట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

# రోలెక్స్ రేంజ్ లో హారోల్డ్ దాస్




కోలీవుడ్ సూపర్ స్టార్ విజయ్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న లియో సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. కమల్ హాసన్ తో విక్రమ్ సినిమా చేసిన తర్వాత లోకేష్ కనగరాజ్ సినిమా అనగానే అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. లియో సినిమా ఆ రేంజ్ లోనే ఉంటుందని తాజాగా మరోసారి లోకేష్ కనగరాజ్ అర్జున్ సర్జా వీడియో తో చెప్పకనే చెప్పాడు. లియో సినిమాను భారీ ఎత్తున పాన్ ఇండియా రేంజ్ లో రూపొందిస్తున్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ వరుసగా సర్ ప్రైజ్ లతో సినిమాపై అంచనాలు పెంచుతున్నాడు. సంజయ్ దత్ తో పాటు ఈ సినిమాలో అర్జున్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. తాజాగా అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా 40 సెకన్ల వీడియోను విడుదల చేసి సినిమాపై అంచనాలు పెంచాడు. కమల్ హాసన్ 'విక్రమ్' సినిమాలో చివర్లో వచ్చే సూర్య పాత్ర రోలెక్స్ ఏ స్థాయిలో పాపులారిటీని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.

ఆ పాత్ర స్థాయి లోనే... ఆ పాత్ర మాదిరి గానే అర్జున్ పాత్ర ఉంటుందని బర్త్ డే స్పెషల్ వీడియో చూస్తూ ఉంటే అర్థం అవుతుంది. ఈ సినిమా లో అర్జున్ ను హారోల్డ్ దాస్ అనే పాత్ర లో చూపించబోతున్నారు. సినిమా లోని ప్రతి పాత్రను అద్భుతంగా చిత్రీకరించగల సత్తా ఉన్న దర్శకుడు లోకేష్ కనగరాజ్. అందుకే ఆయన హారోల్డ్ దాస్ పాత్రను కూడా అత్యంత విభిన్నంగా చూపించబోతున్నాడని ఎంట్రీ తోనే క్లారిటీ వచ్చింది. లియో సినిమా లో విజయ్ కి జోడీగా త్రిష నటిస్తున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన ప్రమోషనల్ కార్యక్రమాల హడావుడి నేపథ్యంలో ఎప్పటికప్పుడు ఫోటోలు విడుదల చేస్తున్నారు. తాజా వీడియో వైరల్ అవ్వడంతో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. అనిరుధ్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా అక్టోబర్ లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

# వరుణ్ తేజ్ "మట్కా" పై లేటెస్ట్ అప్డేట్.!



మన టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా ఇప్పుడు పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ లు చేస్తుండగా వీటిలో రీసెంట్ గా అయితే టాలెంటెడ్ దర్శకుడు "పలాస" ఫేమ్ కరుణ కుమార్ తో అనౌన్స్ చేసిన చిత్రం "మట్కా" కూడా ఒకటి. మరి ఈ చిత్రం పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా అనౌన్స్ చేయగా ఈ చిత్రంలో అయితే బాలీవుడ్ స్టార్ బ్యూటీ నోరా ఫతేహి కూడా నటిస్తున్నట్టుగా కన్ఫర్మ్ అయ్యింది.అయితే లేటెస్ట్ గా నోరా పై ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఇప్పుడు బయటకి వచ్చింది. దీని ప్రకారం నోరా ఫతేహి లేటెస్ట్ గా హైదరాబాద్ లో ల్యాండ్ అయ్యినట్టు తెలుస్తుంది. మరి ఇక్కడ ఈ చిత్రంలో తన లుక్ టెస్ట్ కోసం ఆమె వచ్చిందట. దీనితో ఈ న్యూస్ ఇప్పుడు బయటకి వచ్చింది. ఇక ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తుండగా జీవీ ప్రకాష్ సంగీతం అందిస్తుండగా వైరా క్రియేషన్స్ వారు అయితే నిర్మాణం వహిస్తున్నారు.

# రవితేజ-విశ్వక్ సేన్ సినిమా.. ఎక్కడి వరకు వచ్చిందంటే..



యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విశ్వక్ సేన్ ప్రస్తుతం మంచి జోరు మీద ఉన్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది దాస్ కా ధమ్కీ మూవీతో ప్రేక్షకుల ముందుకి వచ్చి సూపర్ హిట్ అందుకున్న ఆయన.. ఈ చిత్రంతోనే దర్శకుడిగా, నిర్మాతగా కూడా సక్సెస్ అందుకున్నారు. అయితే ఇప్పుడాయన చేతిలో రెండు సినిమాలు ఉన్న సంగతి తెలిసిందే. అందులో ఒకటి.. రవితేజ ముళ్ళపూడి దర్శకత్వంలో చేస్తున్నారు. రామ్ తాళ్లూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది. అవుట్ అండ్ అవుట్ కమర్షియల్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రాన్ని దర్శకుడు రవితేజ రూపొందిస్తున్నారు. ఆ మధ్య షూటింగ్ లో భాగంగా ఫస్ట్ షెడ్యూల్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం.. ఇప్పుడు తాజాగా రెండో షెడ్యూల్ ను కూడా పూర్తి చేసుకుందట. ప్రస్తుతం ఈ విషయం టాలీవుడ్ వర్గాల నుంచి తెలిసింది. దీంతో విశ్వక్.. తన మరో సినిమాపైకి ఫోకస్ ను షిఫ్ట్ చేశారట. కృష్ణ చైతన్య దర్శకత్వంలో ఆయన గ్యాంగ్స్ ఆఫ్ గోదారి సినిమా చేస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. దాదాపు చివరి దశకు చేరుకున్న ఈ మూవీ షూటింగ్ కోసం రెడీ అవుతున్నారట. ఈ సినిమా చిత్రీకరణ కంప్లీట్ గా పూర్తవ్వగానే మళ్లీ రవితేజ సినిమా చిత్రీకరణను షురూ చేస్తారని తెలిసింది. ఇకపోతే ఈ రెండు చిత్రాల సంగతి పెక్కనపెడితే ఇప్పటివరకు నటుడిగా, నిర్మాతగా, డైరెక్టర్ గా రాణించిన విశ్వక్ సేన్ ఇప్పుడు మరో కొత్త అవతారం ఎత్తబోతున్నారు. ఆహాలో సరికొత్త గేమ్ షోతో హోస్ట్ గా రానున్నారు.

ఫ్యామిలీ ధమాకా పేరుతో ఈ షో త్వరలోనే ప్రారంభం కానుంది. ఆగస్ట్ 15న దీనికి సంబంధించిన ప్రోమోను కూడా రిలీజ్ చేయగా అభిమానులను ఆకట్టుకుంది. ఇకపోతే విశ్వక్ కెరీర్ విషయానికొస్తే.. పిట్టకథ షార్ట్ ఫిలింతో కెరీర్ ప్రారంభించిన ఆయన.. వెళ్ళిపోమాకే హీరోగా ఎంట్రీ ఇచ్చి.. ఈ నగరానికి ఏమైంది, ఫలక్ నుమా దాస్ చిత్రాలతో మాస్ కా దాస్ గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత హిట్ తో స్టార్ ఇమేజ్ సొంతం చేసుకున్నారు. పాగల్, అశోకవనంలో అర్జున కళ్యాణం, ఓరి దేవుడా, దాస్ కా ధమ్కీ వంటి చిత్రాలతో అలరించారు.

# విజయ్ "లియో" కి సెన్సేషనల్ టోటల్ బిజినెస్?




ఇప్పుడు సౌత్ ఇండియా సినిమా నుంచి భారీ హైప్ లో ఉన్న కొన్ని చిత్రాల్లో అయితే కోలీవుడ్ ఇళయ దళపతి విజయ్ హీరోగా త్రిష హీరోయిన్ గా దర్శకుడు లోకేష్ కనగ రాజ్ కాంబినేషన్ లో తెరకెక్కిస్తున్న భారీ చిత్రం "లియో" కూడా ఒకటి. మరి అనౌన్ చేసిన నాటి నుంచే సెన్సేషనల్ హైప్ తెచ్చుకున్న ఈ చిత్రం అప్పుడు నుంచే కోలీవుడ్ హిస్టరీ లోనే ఓ ఆల్ టైం బిగ్గెస్ట్ బిజినెస్ చేసుకున్న సినిమాగా నిలిచింది అని టాక్ ఉంది. ఇక ఇదిలా ఉండగా ఇప్పుడు లేటెస్ట్ గా మరో టాక్ వినిపిస్తుంది. ఈ చిత్రానికి వరల్డ్ వైడ్ గా అన్ని ప్రాంతాలు సహా థియేట్రికల్ నాన్ థియేట్రికల్ బిజినెస్ హక్కులు కలిపి ఏకంగా 400 కోట్ల పై చిలుకే బిజినెస్ ని లియో రిజిస్టర్ చేసినట్టుగా కోలీవుడ్ వర్గాలు చెప్తున్నాయి. మరి ఈ నంబర్స్ ఎంతవరకు నిజమో తెలియాల్సి ఉంది. ఇక ఈ భారీ చిత్రానికి అనిరుద్ సంగీతం అందిస్తుండగా 7 స్క్రీన్ సినిమాస్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

# 'జైలర్' సాహసోపేత యాత్రలు





సూపర్ స్టార్ రజినీకాంత్ తాజాగా జైలర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సినిమాలో యాక్షన్ సన్నివేశాల్లో అదరగొట్టాడ. రజినీకాంత్ ఫ్యాన్స్ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలను.. అడ్వెంచర్ సన్నివేశాలను ఎంజాయ్ చేశారు. ప్రస్తుతం రజినీకాంత్ రియల్ అడ్వెంచర్ లు చేస్తున్నాడు. జైలర్ సినిమా విడుదలకు ముందే రజినీకాంత్ హిమాలయ పర్యటకు వెళ్లిన విషయం తెల్సిందే. అందులో భాగంగా తాజాగా ఉత్తరాఖండ్ లోని ద్వారహత్ పర్వత శ్రేణిలో ఉన్న బాబా గుహ ను సందర్శించారు. అందుకోసం రెండు గంటల అసాధారణ యాత్ర ను రజినీకాంత్ కొనసాగించాడు అంటూ ఆయన సన్నిహితులు చెబుతున్నారు. మహావతార్ బాబాజీ గుహలో రజనీకాంత్ కొంత సమయం ధ్యానం చేయడం జరిగింది. సాధారణంగా రజినీకాంత్ స్థాయి వయసు వారు ఆ గుహ వద్దకు వెళ్లేందుకు డోలెలను ఆశ్రయిస్తారు. కాని ఆయన మాత్రం నడుచుకుంటూ వెళ్లారని తెలుస్తోంది. ఆయన ఈ వయసులో కూడా చాలా యాక్టివ్ గా కనిపిస్తున్నారు. సెలబ్రెటీలు ఈ వయసు లో విదేశాల్లో హాయిగా చక్కర్లు కొడుతూ ఉంటే రజినీకాంత్ మాత్రం హిమాలయాలకు ప్రశాంతత కోసం వెళ్లడం విడ్డూరంగా ఉందంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా పలు సార్లు రజినీకాంత్ హిమాలయ యాత్రలకు వెళ్లిన విషయం తెల్సిందే. ఇక జైలర్ విషయానికి వస్తే భారీ ఎత్తున వసూళ్లు నమోదు చేస్తోంది. ఈ మధ్య కాలంలో రజినీకాంత్ చేసిన ఏ ఒక్క సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద ఈ రేంజ్ లో సక్సెస్ లను అందుకోలేక పోయింది.


## మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

**మీ వార్తకు మీరే యజమాని..!**

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :

1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.